

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్ జీ మరణవార్త తెలిసి చాలా బాధపడ్డాను. ఎన్టీ రామారావుగారి కాలం నుంచి ఎల్లవేళలా ఆసరాగా నిలిచిన ఓ ప్రియతమ సహచరుడిని కోల్పోయాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నరేంద్ర మోడీ విజన్ తో పూర్తిగా ఏకీభవిస్తున్నాను

## టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

ఏపికి ప్రత్యేక హెూదా విషయంలోనే విబేధించాను

**2047 నాటికి ఇండియా మొదటి లేదా ద్వితీయ ఆర్థిక వ్యవస్థ**

దేశానికి యువతే పెద్ద ఆస్తి

**రూ.500, ఆపై నోట్లను రద్దుచేయాలి**

స్థిరమైన ఆర్థికవ్యవస్థతోనే పేదరిక నిర్మూలన సాధ్యం




2047 నాటికి భారతదేశాన్ని నంబర్ వన్ లేదా నంబర్ టూ ఆర్థిక వ్యవస్థగా మార్చవచ్చు. మనం ఆస్థాయికి చేరాలి అనేది నా కోరిక. ప్రధాన మంత్రి కూడా అదే కోణంలో ఆలోచిస్తున్నారు. అందుకే ప్రధాని మోదీతో కీభవిస్తున్నాను. నేను ప్రధాని మోదీ పాలసీలను ఎప్పుడూ వ్యతిరేకించలేదు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా విషయంలోనే మాత్రమే ప్రధానితో విభేదించాను. ప్రపంచం అంతా తిరగి మోదీ భారత్ ను బ్రాండ్ చేస్తున్నారు. దీనికి ఆయనను నేను పూర్తిగా అభినందిస్తున్నాను. మద్దతు ఇస్తున్నాను. నెట్‌వర్కింగ్ ద్వారా ప్రపంచ స్థాయిలో దేశానికి గుర్తింపు తెచ్చారు. ఆయన విజన్ తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇంగ్లీష్ న్యూస్ ఛానల్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన "టైమ్ ఆఫ్ ట్రాన్స్ఫర్మేషన్ .. ది నీడ్ టు కీప్ ఫైటింగ్ " సమ్మిట్ లోచంద్రబాబు ఆన్ లైన్ లో పాల్గొని తన అభిప్రాయాలు పంచుకున్నారు. నాడు నేను విజన్ గురించి మాట్లాడితే నన్ను విమర్శించారు. కానీ విజన్ 2020 హైదరాబాద్‌లో సాకారం అయింది. సమాజం కోసం ముందుచూపుతో పనిచేసే నాయకులు ఎప్పుడూ విమర్శలు ఎదుర్కొంటారు. గతంలో ప్రతిపక్షాలు నన్ను విమర్శించేవి. ఇప్పుడు కూడా నేను విజన్ గురించి మాట్లుతుంటే విమర్శలు వస్తున్నాయి. సమాజంలో రాజకీయం కోణం వేరు. అభివృద్ధి వేరు అని IVలో



**కుప్పంలో పెట్రేగిపోయిన పోలీసులు.. ఎన్‌కౌంటర్ చేస్తామంటూ టిడిపి కార్యకర్తకు బెదిరింపు** VIIలో



**రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి.. వర్ల రామయ్య** VIIలో

## త్వరలోనే సరికొత్త సంక్షేమ పథకాలు ప్రకటిస్తాం

### చంద్రబాబు వెల్లడి

**టిడిపితోనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం.. నిరుపేదలకు అండగా టిడిపి జండా**

తప్పుడు ఆరోపణలకు ఎంతో క్షోభపడ్డాను .. ఏం ఘనకార్యం చేశారని స్టిక్కర్లు

**జగన్ ను నమ్ముకున్న పోలీసులు జాగ్రత్తగా వుండాలి**

పెదకూరపాడు నియోజకవర్గంలో భారీ రోడ్ షో బహిరంగసభ

అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు తొలగిస్తామని జగన్



ప్రచారం చేస్తున్నాడు. అది నిజం కాదు. త్వరలోనే మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు ప్రకటిస్తాం. వాటన్నింటిని పారదర్శకంగా అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మంగళవారం పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైకుంటపురం నుంచి అమరావతి వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. ప్రతిచోటా చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం అమరావతిలో VIIIలో



## రేపో,మాపో జగన్ జైలుకెళ్లడం ఖాయం!

### నారా లోకేష్ వెల్లడి

చంచల్ గూడా జైలు జగన్ రావాలి, కావాలి అంటోంది!

**దళిత డ్రైవర్ ను డోర్ డెలివరీ చేస్తే షర్ట్ ఎందుకు విప్పలేదు?**

నా పాదయాత్రను అడ్డుకునేందుకు కుక్కల్ని పంపిస్తున్నారు

**అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ మంచినీటి కుళాయి**

మంత్రాలయంలో అవినీతి బాలనాగు అరాచకాలు

**కోసిగి బహిరంగసభలో యువనేత నారా లోకేష్**

జగన్ రేపో, మాపో జైలుకు వెళ్లడం ఖాయం. అవినీతి కేసుల్లో వెళతాడో, బాబాయిని చంపిన కేసులో వెళతాడో వెంకన్నకే తెలుసు. అందుకే ఆయనను జైలు జగన్ అంటున్నానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజక వర్గం కోసిగిలో జరిగిన భారీ బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ బాబాయిని లేపేసిన కేసులో కుటుంబం మొత్తం ఇరుక్కుపోయిందని ఆరోపించారు. ఎపిలో జగన్, అవినాష్, భారతీ రెడ్డి ఎప్పుడు ఎవరిని అరెస్టు చేస్తారోనని జనం బెట్టింగులు కాస్తున్నారు. చంచల్ గూడా జైలు జగన్ రావాలి, జగన్ కావాలి IIలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 80వ రోజు
## 25-04-2023

### కోసిగి, మంత్రాలయం నియోజకవర్గం (కర్నూలు జిల్లా).

### శిలాఫలకాలను ధ్వంసం చేసినంత మాత్రాన అభివృద్ధి ఆనవాళ్లను చెరిపి వేయగలరా?

ఈరోజు తుంబళం క్రాస్ వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, శ్రీరాఘవేంద్ర స్వామి కొలువై ఉన్న మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. ఎడారిలో ఒయాసిస్ మాదిరిగా గవిగట్టు శివార్లలో నీటితో కళకళలాడుతున్న పులికనుమ బ్రాంచి కెనాల్ ను చూశాను. ఇది ఎక్కడ నుండి వస్తోందని స్థానిక ఇన్ ఛార్జి తిక్కారెడ్డన్నను అడిగాను. కరువుసీమలో సాగు, తాగునీరు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఫలితమే ఈ కాల్వ అని చెప్పినపుడు నా మనసు ఆనందంతో ఉప్పొంగింది. తుంగభద్ర ఎల్ఎల్ సి కెనాల్ కు నీరు నిలిపివేసినపుడు ప్రత్యామ్నాయ సాగునీటి వనరుగా కోసిగి మండలం పులికనుమ వద్ద రూ. 261కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని గత టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తిచేశారు. దీనిద్వారా 64 గ్రామాలకు తాగునీరు, 27వేల ఎకరాలకు సాగునీరు అందించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. దీనిద్వారా మంత్రాలయం నియోజకవర్గంలో ప్రజలకు తాగునీరు అందించాలని భావించి 2018లో నేను పంచాయితీ రాజ్ మంత్రిగా ఉన్నపుడు కోసిగిలో రూ.1500 కోట్లతో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశాను. దానిని కొనసాగించడం చేతగాని స్థానిక ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వైసిపి ముష్కరమూకలతో సంబంధిత శిలాఫలకాన్ని ధ్వంసం చేయించారు. శిలాఫలకాలనైతే తొలగించగలరు గానీ.. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి ఆనవాళ్లను చెరిపేయడం వైసిపి సైకోలకు సాధ్యంకాదు.పాదయాత్ర దారిలో బాపులదొడ్డి గ్రామస్తులు నన్ను కలిశారు. మా గ్రామంలో వాటర్ ట్యాంక్ పగిలిపోవడంతో నీళ్లు సరిగా రావడం లేదు. గ్రామంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజీలను శుభ్రం చేయడం లేదు. రేషన్ బళ్ల ద్వారా బియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదు. వాడకపోయినా కరెంటు బిల్లులు భారీగా వేస్తున్నారని వాపోయారు. పీకలబెట్ట గ్రామస్తులు తమ సమస్యను తెలియజేస్తూ... తాగునీటి సమస్య అధికంగా ఉంది. జొమ్మలదిన్నె చెరువునుంచి పైపులైను ద్వారా స్టోరేజ్ ట్యాంకుకు నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని, పులికనుమ కాల్వ ద్వారా పొలాలకు సాగునీరు అందించాలని కోరారు. కోసిగి ప్రజలు తమ కష్టాలను వివరిస్తూ వేసవిలో తాగునీటి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో కోసిగి డిగ్రీ కాలేజికి జిఓ ఇచ్చినా, వైసిపి ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదని తెలిపారు. వైసిపి ప్రజాప్రతినిధులకు దోచుకోవడం, దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంపై లేకపోవడం దురదృష్టకరం. మండువేసవిలో ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమ బిడ్డ ఎలా అవుతారో ప్రజలంతా ఆలోచించాలి. మీ అందరి ఆశీస్సులతో రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం సీమలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని యువగళం సాక్షిగా నేను మాట ఇస్తున్నాను. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మంత్రాలయం, మెలిగనూరు, తుంగభద్ర, రామాపురం, మాధవరం, గుడి కంబాలి, నదిచాగి ఇసుక రీచుల నుండి అక్రమంగా ఇసుకను దోచేస్తున్నారు. పెదకడుబూరులో సెంటు స్థలాల కోసం ఐదెకరాలను ఎకరా రూ.5లక్షలకు కొని, ప్రభుత్వానికి 40 లక్షలకు అమ్మేసాడు. కోసిగిలో దళిత రైతు రామాంజనేయులుకి చెందిన 4 ఎకరాల భూమిని ఇళ్లస్థలాల పేరుతో లాక్కున్నారు. చిన్న తుంబళం గ్రామం రాయులచెరువులో తరతరాలుగా చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారులను తరిమేసి చెరువు ఆక్రమించుకున్నాడు. రాగిమానుదొడ్డి, కంబదహాల్ గ్రామంలోని ఎర్రమట్టిని అక్రమంగా తవ్వేసి, టిప్పర్ ఎర్రమట్టిని రూ.6 వేలకి అమ్మేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా కర్ణాటక తరలించి, అవే బళ్లపై కర్ణాటక నుంచి మద్యం తెప్పిస్తున్నాడు. ఎమ్మెల్యే దగ్గరి బంధువు మురళి రెడ్డి మద్యం మాఫియా నడుపుతున్నాడు. ఎమ్మెల్యే అన్న కొడుకు ప్రదీప్ రెడ్డి భూకబ్జాలు, సెటిల్మెంట్లు చేస్తున్నాడు. మంత్రాలయంలో ఎవరు వెంచర్ వెయ్యాలన్నా ప్రదీప్ రెడ్డికి కప్పం కట్టాల్సిందే. రైతులకు సాగునీరు అందివడం కోసం ఏర్పాటుచేసిన పులికనుమ రిజర్వాయర్, గురురాఘవేంద్ర ప్రాజెక్టును ఎమ్మెల్యే చేపల చెరువుగా మార్చేసి, బినామీలతో చేపల వ్యాపారం చేయిస్తూ కోట్లు గడిస్తున్నాడు. ఈ అరాచకాలను ఎండగట్టేందుకే యువగళం పాదయాత్ర... నాతో గొంతు కలపండి!

Yours
Nara Lokesh

## యువగళం
## పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం 1030.6 కి.మీ.
ఈరోజు నడిచిన దూరం 10.6 కి.మీ.
81వ రోజు (26-4-2023)
యువగళం వివరాలు:
మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం (కర్నూలు జిల్లా):

ఉదయం
7.00 : కోసిగి శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
9.00 : డి.బెళగల్ పంచాయితీ దొడ్డిలో స్థానికులతో సమావేశం.
9.25 : డి.బెళగల్ లో విఆర్ఓలతో సమావేశం.
9.50 : పల్లెపాడు క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
11.00 : గురురాఘవేంద్ర ప్రాజెక్టు క్రాస్ వద్ద మాటామంతీ.
12.05 : లచ్చుమర్రి క్రాస్ సమీపంలో ముఖాముఖి.
1.05 : లచ్చుమర్రి క్రాస్ సమీపంలో భోజన విరామం.

సాయంత్రం
4.00 : లచ్చుమర్రి క్రాస్ వద్ద నుంచి పాదయాత్ర కొనసాగింపు.
5.00 : లచ్చుమర్రిలో ఈ-సేవ ఉద్యోగులతో సమావేశం.
6.40 : మాధవరం శివారు విడిది కేంద్రంలో బస.









## ఇటువంటి మంచిపని ఒక్కటైనా చేశావా జగన్?

కరువుసీమలో సాగు, తాగునీరు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడిన కష్టం అడుగడుగునా సాక్షాత్కరిస్తోంది. మంత్రాలయం నియోజకవర్గం గవిగట్టు శివార్లలో పులికనుమ బ్రాంచి కెనాల్ ఎడారిలో ఒయాసిస్సులా నీళ్లతో కళకళలాడుతూ కన్పించింది. తుంగభద్ర ఎల్ఎల్ సి కెనాల్ కు నీరు నిలిపివేసినపుడు ప్రత్యామ్నాయ సాగునీటి వనరుగా కోసిగి మండలం పులికనుమ వద్ద రూ. 261కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని గత టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తిచేశారు. దీనిద్వారా 64 గ్రామాలకు తాగునీరు, 26వేల ఎకరాలకు సాగునీరు అందించేలా డిజైన్ చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాయలసీమ ప్రజల కళ్లలో ఆనందం చూసేలా ఒక్క పనైనా చేశావా జగన్మోహన్ రెడ్డీ?

చైతన్యరథం

# కోసిగిలో కేక పుట్టించిన యువగళం పాదయాత్ర

## అడుగడుగునా యువనేతకు అపూర్వ స్వాగతం - మంత్రాలయం నియోజకవర్గంలో జనహోరు









యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 80వరోజు మంగళవారం మంత్రాలయం నియోజకవర్గంలో ప్రవేశించింది. గవిగట్టు క్రాస్ వద్ద మంత్రాలయం నియోజకవర్గంలోకి ప్రవేశించిన నారా లోకేష్ కు ఇన్చార్జి తిక్కారెడ్డి, టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగిలో యువగళం పాదయాత్ర కేక పుట్టించింది. అడుగడుగునా మహిళలు హారతులిచ్చి నీరాజనాలు పట్టారు. యువనేతను లోకేష్‌ని చూసేందుకు భారీగా మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. మెయిన్ రోడ్డు పక్కన ఉన్న భవనాల పైకి ఎక్కిన జనం యువనేతకు అభివాదం చేశారు. దారిపొడవునా అందరినీ ఆప్యాయంగా పలకరించిన యువనేత వారితో ఫోటోలు దిగారు. తనని కలవడానికి వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వచ్చే ఆదాయంతో బ్రతకడం కష్టం గా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారం తగ్గిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. కోసిగి యల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపులదొడ్డి, పీకలబెట్ట, కోసిగిలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న కష్టాలపై యువనేతకు వినతిపత్రాలు సమర్పించారు. కోసిగి యల్లమ్మ దేవాలయం సమీపంలో జరిగిన బహిరంగసభకు భారీఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం కోసిగి శివారు విడిది కేంద్రానికి చేరుకున్నారు.









**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**ఇచ్చేది అరకొర జీతాలు, అవికూడా సరిగా రావడం లేదు**

**- తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు**

తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస నడిపే డ్రైవర్లకు నెలకు పీఎఫ్ పోను రూ.7వేలు మాత్రమే ఇస్తున్నారు. ఇంటి ఖర్చులకు కూడా సరిపోవడం లేదు. గత ప్రభుత్వంలో రూ.6,500 వచ్చేవి.. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.500 మాత్రమే పెంచారు. జీతాలు కూడా నెలకు రావు.. మూడు, నాలుగు నెలలకు ఒకసారి వస్తాయి. ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలంటే భయపడి ఎవరూ ముందుకురావడం లేదు.





**కౌలురైతునని భరోసా ఇవ్వలేదు: గురిమినేని వెంకయ్య కోసిగి రైతు**

నాకు సొంతంగా నాలుగు ఎకరాల పొలం ఉన్నా అది బీడుభూమి. 1.25 లక్షలు పెట్టి 2 ఎకరాలు కౌలుకు తీసుకున్నా, వేరుశెనగ నాటితే రూ.1 లక్ష వచ్చాయి. కనీసం కూలీ ఖర్చులకు కూడా రాలేదు. అందుకే ప్రస్తుతం ఆముదాలు నాటాను. కౌలు రైతునని నాకు రైతు భరోసా కూడా ఇవ్వలేదు. 2 కిమీ నుండి పైపులైన్లు వేసి నీళ్లు నడిపిస్తున్నాం. ఖర్చు ఎక్కువ రాబడి తక్కువైంది.







చైతన్యరథం

# రేపో, మాపో జగన్ జైలుకెళ్లడం ఖాయం!

(మొదటిపేజీ తరువాయి)

అంటోంది... శాశ్వతంగా జైలుకు పంపించే బాధ్యత ప్రజలపై ఉంది. నా పాదయాత్రను అడ్డుకునేందుకు వైకాపా కుక్కల్ని పంపుతున్నారు. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర. నా జోలికొస్తే తోలివలిచి ఇంటికి పంపిస్తా. జగన్ ఒక చెత్త ముఖ్యమంత్రి. సింహాద్రి కొండపై కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని అసమర్థుడు. భక్తులను పోలీసులతో కొట్టించాడు. రబీలో ఎంత ధాన్యం కొంటారో ఒక పాలసీ అంటూ లేని చెత్త ప్రభుత్వం. వైసిపి ఒక రసికరాజుల పార్టీ. ఒకరు ప్యాంటు తీస్తారు. అవంతి షర్టు తీస్తారు. అంబటి అన్నీ తీస్తారు. బట్టలు లేకుండా తిరగడం వారికి ఫ్యాషన్.... వారందరినీ ఆదర్శంగా తీసుకుని మంత్రి సురేష్ వచ్చారు. దళిత డ్రైవర్ ను చంపినపుడు ఎందుకు షర్ట్ విప్పలేదు? విదేశీ విద్య పేరు మార్చినపుడు ఎందుకు షర్ట్ విప్పలేదు? దళితులకు 27సంక్షేమ పథకాలు రద్దుచేసినపుడు ఎందుకు షర్ట్ విప్పలేదు? నేను దళితులను అనని మాటలను అన్నట్లు ఫేక్ వీడియోలో సృష్టించి వదిలారు భారతీ రెడ్డి. దమ్ముంటే ధైర్యం ఉంటే మొత్తం వీడియో బయటపెట్టండి... నిరూపించలేకపోతే సాక్షి మూసేస్తారా? దొంగలు, రౌడీలు, 420లపై ప్రజలంతా పిడికిలి బిగించి పోరాడాలి. మంత్రాలయం మాస్ జాతర చూస్తే జగన్ కి మైండ్ బ్లాంక్ అవ్వడం ఖాయం. మంత్రాలయం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం. శ్రీశ్రీ రాఘవేంద్రస్వామి నడిచిన నేల ఇది. కౌతాళం ఖాదర్ లింగ దర్గా, ఉరుకుంద ఈరన్న క్షేత్రం ఉన్న పుణ్య భూమి మంత్రాలయం. ఆధ్యాత్మిక కేంద్రం మంత్రాలయంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం అని లోకేష్ పేర్కొన్నారు.





### ధాన్యం కొనుగోలు పాలసీలేని చెత్తప్రభుత్వం

జగన్ ది ఎంత చెత్త ప్రభుత్వమో తెలుసా? కనీసం రబీ లో ఎంత ధాన్యం కొంటారో చెప్పలేని ప్రభుత్వం ఇది. రబీ ధాన్యం కొనుగోలు పాలసీ కూడా ప్రకటించలేని చెత్త ప్రభుత్వం ఇది అని లోకేష్ విమర్శించారు. అకాల వర్షాలు కారణంగా వరి, మామిడి,మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతే కనీసం సిఎం కి సమీక్ష చేసే ఖాళీ కూడా లేదు. జగన్ కి అన్ని కన్నింగ్ బుద్ధులే అందుకే ఆయనకి జైలు జగన్ అని పేరు పెట్టాను. జైలు జగన్ పెద్ద ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్. ఆయన ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతాను. జైలు జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జైలు జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి అన్నారు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్

జైలు జగన్ కట్టింగ్ మాస్టర్ అని లోకేష్ పేర్కొన్నారు. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ కోడికత్తి జగన్. జైలు జగన్ యువత ఎప్పటికీ పేదరికం లోనే ఉండాలి అనుకుంటున్నాడు. అందుకే ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### మహిళల తాళిబొట్లు తెంచుతున్న జైలు జగన్

జైలు జగన్ మహిళల తాళిబొట్లు తెంచేస్తున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. రైతు రాజ్యం తెస్తానన్న జైలు జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జైలు జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. జైలు జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు.

### బిసిల బ్యాక్ బోన్ విరిచిన జైలు మోహన్

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు జైలు మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జైలు జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారన్నారు.

IIIలో





# రేపో, మాపో జగన్ జైలుకెళ్లడం ఖాయం!

(III తరువాయి)

**మైనారిటీలనూ ముంచేశాడు జైలు జగన్**

జైలు జగన్ ప్రభుత్వం మైనారిటీలను కూడా ముంచేసింది అని లోకేష్ విమర్శించారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జైలు జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు.ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు అని వివరించారు.

**రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్**

జైలు జగన్ నేను రాయలసీమ బిడ్డ అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

**మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగు కాదు. విషనాగు**

మంత్రాలయం ఎమ్మెల్యే పేరు బాలనాగిరెడ్డి. మంత్రాలయం రూపురేఖలు మారుస్తాడు అని మీరు మూడు సార్లు వరుసగా గెలిపించారు. మంత్రాలయం లో మార్పు వచ్చిందా? ఇక్కడ అభివృద్ధి నిల్లు, అవినీతి ఫుల్లు. అందుకే మీ ఎమ్మెల్యే పేరు మార్చాను ఆయన బాల నాగు కాదు విష నాగు అని లోకేష్ ఎద్దేవా చేశారు. తండ్రి విష నాగు, అన్న కొడుకు ప్రదీప్ రెడ్డి మంత్రాలయంని కేకులా కోసుకొని పంచేసుకున్నారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ పేరుతో మంత్రాలయాన్ని దోచేస్తుంది విష నాగు మాఫియా. మంత్రాలయం, మెలిగనూరు, తుంగభద్ర, రామాపురం, మాధవరం, గుడి కంబాలి, నదిచాగి ఇసుక రీచుల నుండి అక్రమంగా ఇసుక దోచేస్తున్నాడు విష నాగు. పెదకడుబూరు లో సెంటు స్థలాల కొనుగోలు లో భారీ స్కామ్ చేసాడు విష నాగు. ఐదు ఎకరాల భూమి ఎకరా 5 లక్షలకు కొని ప్రభుత్వానికి 40 లక్షలకు అమ్మేసాడు. ఆ ఇళ్ల స్థలాలు ఎక్కడో తెలుసా? వాగులు, వంకలు. ఈ విష నాగు అక్కడ ఒక్క రోజైనా ఉండగలడా? సెంటు స్థలాల కోసం దళితుల భూములు లాక్కున్నారు. కోసిగిలో ఓ దళిత రైతు రామాంజనేయులు కి చెందిన 4 ఎకరాల భూమిని లాక్కున్నారు విష నాగు అని ఆరోపించారు.



**తలనీలాలు, కొబ్బరికాయలనూ వదల్లేదు**

చిన్న తుంబళం గ్రామం రాయలచెరువులో తరతరాలుగా చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారులను తరిమేసి చెరువు ఆక్రమించుకున్నాడు ఈ విష నాగు అని లోకేష్ ధ్వజమెత్తారు. ఆఖరికి దేవుడ్ని కూడా వదలలేదు మీ విష నాగు. ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో టెంకాయలు, తలనీలాలు కూడా టెండర్ లేకుండా కొట్టేసారు ఈ విషనాగు అనుచరులు. రాగిమానుదొడ్డి, కంబధహాల్ గ్రామంలోని ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. టిప్పర్ ఎర్రమట్టిని రూ.6 వేలకి అమ్మేస్తున్నారు. తుంగభద్ర కేంద్రం గా అక్రమ బియ్యం మాఫియా నడుపుతున్నాడు విష నాగు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా కర్ణాటక తరలిస్తున్నారు. బళ్లు ఖాళీగా తేవడం ఎందుకు అని కర్ణాటక మద్యం తెప్పిస్తున్నాడు. కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తెచ్చి పల్లెపల్లెకు ఎమ్మెల్యే దగ్గరి బంధువు మురళి రెడ్డి మద్యం మాఫియా నడుపుతున్నాడు. పెదకడుబూరు మండలం హనుమాపురం గ్రామంలో ఓంకారప్ప భూమిని విష నాగు అనుచరుడు మోహన్ రెడ్డి తన పేరుతో రిజిస్టర్ చేయించుకున్నారు. విష నాగు అన్న కొడుకు ప్రదీప్ రెడ్డి భూకబ్జాలు, సెటిల్మెంట్లు చేస్తున్నాడు. మంత్రాలయంలో ఎవరు వెంచర్ వెయ్యాలన్నా ప్రదీప్ రెడ్డికి కప్పం కట్టాల్సిందేనన్నారు.

**పులికనుమ ప్రాజెక్టును చేపలచెరువుగా మార్చేశాడు**

రైతులకు సాగు నీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన పులికనుమ రిజర్వాయర్ను, గురురాఘవేంద్ర ప్రాజెక్టును విష నాగు చేపల చెరువుగా మార్చేసాడని లోకేష్ ఆరోపించారు. బినామీలతో చేపల వ్యాపారం చేయిస్తూ కోట్లు గడిస్తున్నాడు. అడ్డుకున్న రైతుల్ని పోలీస్ స్టేషన్ కి పిలిచి కేసులు పెట్టారు. రూ. 11 కోట్లతో చేపట్టిన శ్రీకృష్ణ దేవరాయ కాలువ ఆధునీకరణలో ఎమ్మెల్యేకి పెద్ద ఎత్తున ముడుపులు అందాయి. విష నాగు ఇంట్లో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. అయినా వీళ్ళకి మంత్రి పదవి ఇవ్వలేదు ఎందుకో తెలుసా? ఈ ఫ్యామిలీ అవినీతి లో ఎక్కడ తనని మించిపోతారో అని జగన్ అనుకున్నాడు. అందుకే మంత్రి పదవి ఇవ్వలేదు. మంత్రి పదవి ఇవ్వనందుకు జగన్ ఒక పనికిమాలిన సిఎం అంటూ క్యాష్ ప్రసాద్ ఈ మధ్యే జగన్ పై ఎదురుదాడి మొదలు పెట్టాడు అని వివరించారు.



**మంత్రాలయాన్ని అభివృద్ధి చేసింది టిడిపి**

మంత్రాలయాన్ని అభివృద్ధి చేసింది టిడిపి అని లోకేష్ చెప్పారు. గ్రామాల్లో సిసి రోడ్లు వేసింది టిడిపి. మంత్రాలయం లో రూ. 6 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేసింది టిడిపి. రూ.13 కోట్లతో మంత్రాలయం పట్టణానికి, చిలకలదోన, సుగూరు, కల్లుదేవకుంట గ్రామాలకు రూ.13 కోట్లతో తాగునీరు అందించాం. గురు రాఘవేంద్ర స్వామి, ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయాలను అభివృద్ధి చేసి పన్ను మినహాయింపు ఇచ్చాం. అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పిస్తే..స్టికర్లు మాత్రం వైసీపీ పార్టీవి వేసుకుంటున్నారు. గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాలకు సాగునీరు అందించటం జరిగింది. కానీ మీరు ఏమి చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. ఉపాధి అవకాశాలు, వ్యవసాయ పనులు లేక పెద్ద ఎత్తున వలసలు పోతున్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని టీడీపీ ప్రభుత్వంలో రూ.1,986 కోట్లు మంజూరు చేసి ఆర్డీఎస్ కుడి కాలువ పనులు చేపట్టాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు ఆపేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**కోసిగి ప్రజల తాగునీటి కష్టాలు తీరుస్తాం**

కోసిగిలో తాగునీరు కోసం ప్రజలు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. కోసిగి లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని లోకేష్ వెల్లడించారు. కోసిగిలో ఇండోర్ స్టేడియం కోసం టీడీపీ ప్రభుత్వంలో రూ.3కోట్లు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిధులు ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేస్తాం. కోసిగి లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. ఇక్కడ వేరు శనగ, మిరప, పత్తి, ఉల్లి రైతులు పడే కష్టాలు నాకు తెలుసు. మీకు పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాది. గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాల నిర్వహణకు రూ.15 కోట్లు ఇవ్వకపోవడంతో ఒక్క టీఎంసీల కూడా లిఫ్ట్ చేయలేదు. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. ఆ పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం. మంత్రాలయం మండలం సూగూరు, వగరూరు, బూదూరు, తిమ్మాపురం, చెట్నహల్లె, కలుదేవకుంట, చిలకలడోన గ్రామాలకు తుంగభద్ర నది నుంచి తాగునీరు అందించేందుకు టీడీపీ ప్రభుత్వంలో రూ.11 కోట్లతో పనులు మొదలు అయ్యింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లు పట్టించుకోలేదు. ఆ పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తాం. 2009 వరదలకు మంత్రాలయం పూర్తిగా మునిగి పోయింది. ఫ్లడ్ వాల్ నిర్మాణం కలగానే మిగిలింది. 2009 నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఫ్లడ్ వాల్ గురించి పట్టించుకోలేదు. టిడిపి అధికారంలోకి రాగానే ఫ్లడ్ వాల్ నిర్మాణం చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# నరేంద్ర మోడీ విజన్ తో పూర్తిగా ఏకీభవిస్తున్నాను

(మొదటిపేజి తరువాయి)

నమ్ముతాను. దేశం, సమాజం శాశ్వతం. భారతదేశాన్ని నంబర్ వన్ చేయడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి. రాజకీయ పార్టీలు వేరు అయినా నేషన్ ఫస్ట్ అని నేను భావిస్తాను అని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి 2050 వరకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ (జనాభా నిష్పత్తి) ప్రయోజనం ఉంది. ప్రస్తుతం భారతీయ జనాభాలో 40 శాతం మంది 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉన్నారు. యువత ఎక్కువ కలిగిన దేశం మనది. ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా, అందుకు అనుగుణంగా పాలసీలు తీసుకురావడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందవచ్చు. దేశానికి యువత పెద్ద ఆస్తి అని పేర్కొన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ పరంగా ఉచ్ఛ దశలో ఉన్నాం. సాంకేతికత విప్లవాన్ని తెస్తుందని మొదటి నుంచి నేను చెపుతూ వస్తున్నాను. నాలెడ్జ్ ఎకానమీ అనేది ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుందన్నారు. సాంకేతిక విప్లవానికి హైదరాబాద్ ప్రయాణం నిదర్శనం. నేడు తెలంగాణ దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతోంది. మైక్రో సాఫ్ట్ తీసుకురావడానికి నాడు నేను మన బలాలు ఎంటో బిల్ గేట్స్ కు వివరించాను. భారతీయులు గణితంలో, ఇంగ్లీషులో ప్రావీణ్యం కలిగిన వారు అని వివరించాను. దీంతో బిల్ గేట్స్ అంగీకరించి హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. మన కరెన్సీలో ఉన్న రూ. 500 ఆపై నోట్లను రద్దు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డిజిటల్ చెల్లింపుల వినియోగంలో నేడు మనం ఇతర దేశాల కంటే ముందున్నాం. పెద్ద నోట్లు రద్దు ద్వారా ఎన్నికల్లో డబ్బు పంపిణీ నివారించవచ్చు. రాజకీయాలలో పారదర్శకత వస్తుంది. రాజకీయ అవినీతిని నియంత్రిస్తే అది దేశానికి ఎంతో మేలు చేస్తుంది అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. భారతదేశంలో 30 శాతం మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయి. 2047 నాటికి ప్రతి భారతీయుడిని మధ్యతరగతి వ్యక్తిగా మార్చవచ్చు. పిపిపిపి విధానం ద్వారా ( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) మోడల్ తో ప్రతి కుటుంబానికి స్వల్పకాలిక, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు చేయాలి. తద్వారా ప్రతి కుటుంబంలో మార్పు తీసుకునిరావచ్చు అని చంద్రబాబు సూచించారు. సంపదను పంపిణీ చేయడానికి, సంక్షేమాన్ని అందించడానికి సంపద సృష్టి అవసరమని నేను నమ్ముతాను. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా పేదరిక నిర్మూలన అనేది సాధ్యం అవుతుంది. దాని కోసం ప్రత్యేక ప్రణాళికలను ప్రభుత్వాలు అమలు చేయాల్సి ఉందన్నారు. మన నీటి వనరులను సమర్థంగా వినియోగించడం ద్వారా, వ్యవసాయానికి సాంకేతికత అందించడం ద్వారా సాగులో, రైతుల జీవితాల్లో మార్పులు తీసుకురావచ్చు. రైతుల ఆకాంక్షలను సాకారం చేయడానికి నదుల అనుసంధానం, జీరో బేస్డ్ నేచురల్ ఫార్మింగ్ వంటి వాటిపై దృష్టిపెట్టాల్సి ఉందని చెప్పారు. మన మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్ల కారణంగా పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, హార్టికల్చర్ మొదలైన వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతాంగానికి మేలు చేయవచ్చన్నారు. దేశంలో సరైన విధానాలు రూపొందించడం, అమలు చేయడం ద్వారా అమెరికా, చైనాలను దాటి ఇండియా ప్రపంచ నెంబర్ 1 దేశం అవుతుంది. అతిపెద్ద ఎకానమీ అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 నాటికి భారతదేశం దారిద్ర్య రేఖకు ఎగువకు రావాలి అనేది నా ఆకాంక్ష. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన జాతిగా భారతీయులు వెలగాలి. దీనికి అన్ని అర్హతలు, అవకాశాలు మనకు ఉన్నాయి. అందుకు అనుగుణంగా ప్రయాణం సాగించాల్సి వుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.













చైతన్యరథం

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నారా చంద్రబాబు లేఖ -



- పిడుగుపాటుతో మరణించిన రైతు కుటుంబాలకు పరిహారం 25లక్షల పరిహారం ఇవ్వాలి
- మార్చిలో కురిసిన వర్షాలకు రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.
- గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో చేతికొచ్చే పంట నేలపాలైంది
- కృష్ణా, గుంటూరు, గోదావరి డెల్టా ప్రాంతాల్లో భారీగా వరిపంట దెబ్బతిన్నది
- కళ్లాల్లో ఆరబెట్టిన వేలాది టన్నుల ధాన్యం తడిచిపోయింది.
- మొక్కజొన్న రైతులు కూడా తీవ్రస్థాయిలో నష్టపోయారు.
- ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భారీగా మిరప పంట దెబ్బతిన్నది
- కోతలు పూర్తి కాక.. ఈదురు గాలుల ధాటికి మిరప రాలిపోయింది
- అరటి, మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు.
- పిడుగులు పడి ఏడుగురు రైతులు దుర్మరణం బాధాకరం
- మృతి చెందిన రైతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి
- దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.
- రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.
- వరి, మొక్కజొన్నకు ఎకరాకు రూ.20వేలు, మిర్చి, అరటి, మామిడికి రూ.50 వేలు పరిహారం అందించాలి

# జీతాలు లేక ద్రవిడ యూనివర్శిటీ సిబ్బంది వెతలు

గవర్నర్‌కి లేఖ రాసిన టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



వైసీపీ పాలనలో కుప్పం ద్రవిడ యూనివర్సిటీ దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటోందని రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గవర్నర్‌కు రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. 3 నెలల నుంచి ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించటం లేదని, ఫిబ్రవరి నెలలో కేవలం సీనియర్ ఫ్యాకల్టీకే వేతనాలు చెల్లించారు, జూనియర్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ స్టాఫ్‌కి వేతనాలివ్వలేదన్నారు. 202-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించింది. కానీ కేవలం ఒక్క ద్రవిడ యూనివర్సిటీకీ మాత్రం అదనపు నిధులు కేటాయించకుండా పక్షపాత ధోరణి ప్రదర్శించిందన్నారు. టీడీపీ ప్రభుత్వం 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో ఏ బ్లాక్‌కి రూ. 22 కోట్లు విడుదల చేసిందని, వైసీపీ ప్రభుత్వం 4 నాలుగేళ్ల నుంచి ద్రవిడ యూనివర్సిటీకి అరకొర నిధులు కేటాయిస్తోందన్నారు. అందువల్ల ఉద్యోగులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. యూనివర్సిటీ కోసం భూములు త్యాగం చేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగకులకు వేతనాలివ్వకుండా వైసీపీ ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. గవర్నర్ జోక్యం చేసుకుని ద్రవిడ యూనిర్సిటీ ఉద్యోగులకు వేతానాలిచ్చే చర్యలు చేపట్టాలని కోరారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న జగన్: శిష్టా లోహిత్



హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల కొండను రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే హక్కు జగన్మోహన్ రెడ్డికి ఎవరిచ్చారు? హిందువులు, హిందూ దేవాలయాలంటే ముఖ్యమంత్రికి ఎందుకంత చులకనభావం? తిరుమల బాలాజీ నగర్‌లో నివసించే స్థానికుల ఇళ్లకు జగన్ స్టిక్కర్లు అంటించడం దేనికి సంకేతం? కొండపై ఇంతటి అమానుషానికి పాల్పడతా రని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహఖ కార్యదర్శి, శిష్టా లోహిత్ అరోపించారు. ఈ చర్య కేవలం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే కాదు సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామిని అవమా నించడమే. తిరుమల కొండపై వ్యక్తుల విగ్రహాలు, పార్టీల జెండాలు, చిహ్నాలు, నేతల ఫోటోలు, అన్యమత ప్రచారం దశాబ్ధాలుగా నిషేధంలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించారంటే ఏమనాలి? అసలు అలిపిరి చెక్ పాయింట్ లో ప్రచార సాధనాలను ఎలా అనుమతించారు? రూల్స్ భక్తులకేనా? అధికార పార్టీకి వర్తించవా అని ప్రశ్నించారు. హిందూ మనోభావాలను గౌరవించాలని ఆయన కోరారు.



## చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

రాష్ట్ర పార్టీ రథ సారధి నారా చంద్రబాబు ఈ నెల 26న సత్తెనపల్లి లో జరుగనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రోడ్ షో.. భారీ బహిరంగ సభ జరుగనుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలుగు మహిళలు ఇంటింటికి తిరుగుతూ నుదుట బొట్టు పెడుతూ ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. సత్తెనపల్లి పట్టణ ప్రజలు చంద్రబాబునాయుడికి అపూర్వ స్వాగతం పలకాలని, సభను జయప్రదం చేయాలని కోరారు.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం పెదకూరపాడు నియోజకవర్గానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలుకుతున్న మాజీమంత్రి, కన్నా లక్ష్మీనారాయణ, పలువురు టీడిపి నాయకులు

# టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన సాయి కల్యాణి కుటుంబసభ్యులు



ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం సంబంధించిన పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడును తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి కుటుంబ సభ్యులను కలిశారు.

గన్నవరం తెదేపా కార్యాలయం ధ్వంసం ఘటనలో సాయి కల్యాణిపై రెండు కేసులు పెట్టిన రోజు నుంచి అరెస్టయిన అనంతరం బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయ్యేవరకు, అలాగే ఆమె భర్త సురేంద్రకుమార్, బావ అరుణ్ కుమార్‌లపై పెట్టిన అక్రమ కేసులో బెయిల్ వచ్చేవరకు కుటుంబ సభ్యులకు అనుక్షణం అండగా నిలవడమే కాకుండా నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన చంద్రబాబుకి ఈ సందర్భంగా సాయి కల్యాణి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ నేపద్యంలో పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చంద్రబాబు భరోసానిస్తూ ధైర్యం చెప్పారు.



# టీటీడీ నిఘా విభాగం నిద్ర పోతుందా?: సప్తగిరి ప్రసాద్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి క్షేత్రంలో జగన్మోహన్‌రెడ్డి స్టిక్కర్లు అతికించి రాజకీయ క్షేత్రంగా మార్చేస్తున్నారని, తిరుమల కొండపై రాజకీయ ప్రచారాలు, కార్యక్రమాలు పూర్తిగా నిషేధించినప్పటికి వైసీపీ నేతలు, కార్యకర్తలు బరితెగించి ప్రవర్తించడం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ నాయకుల అత్యుత్సాహంతో తిరుమల కొండపై ఉన్న బాలాజీ నగర్‌లోని ప్రతి ఇంటికి జగన్ స్టిక్కర్లు అంటించడాన్ని ఆయున తప్పుబట్టారు. ప్రభుత్వం మొద్దు నిద్రవీడి తిరుమల పవిత్రతను కాపాడాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వాణిజ్య విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సునీల్ చౌదరి, రాష్ట్ర తెలుగు యువతర సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణన్, మధు యాదవ్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# సమయం లేదు... సమరానికి దిగాల్సిందే



**బీసీలంతా ఏకమై పోరాడితేనే బ్రతుకులు బాగుపడతాయి**

**బీసీలను దగా చేసిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుదాం**

**సగర, ముదిరాజ్, సూర్యబలిజ సాధికార సమితుల శిక్షణా కార్యక్రమంలో కొల్లు రవీంద్ర**

బీసీలంతా ఏకమై పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని బీసీలందరినీ అణచివేయడమే లక్ష్యంగా అడుగులు వేశారు. సంక్షేమ పథకాలు రద్దు చేసి దగా చేశారని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సగర/ఉప్పర, ముదిరాజ్, సూర్యబలిజ సాధికార కమిటీ సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా జగన్ పాలనలో బీసీలు అత్యంత దుర్భరమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. 56 కార్పొరేషన్ల పేరుతో హడావుడి చేసి, ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించినట్లు చెబుతున్న జగన్ రెడ్డి ఆయా కార్పొరేషన్ల ద్వారా ఎంత ఖర్చు చేశారన్న ప్రశ్నకు ఎందుకు సమాధానం చెప్పడం లేదు అని ప్రశ్నించారు. బీసీలకు చెందిన 28 పథకాలు రద్దు చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా పథకాలు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయంలో బీసీల కోసం నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించిన బీసీ భవన్స్, కమ్యూనిటీ హాల్స్, దోబీ ఘాట్స్, సొసైటీ బిల్డింగ్స్‌ను నాలుగేళ్లుగా పూర్తి చేయకుండా పాడుబెట్టారు. విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్టడీ సర్కిల్స్, పెళ్లి కానుకలు, ఆదరణ వంటి పథకాలన్నీ రద్దు చేసి దగా చేశారన్నారు. బీసీలను ఇంకా ఓటర్లుగానే చూస్తూ, వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేస్తున్న జగన్‌ని సాగనంపే వరకు తెలుగుదేశం పార్టీ, బీసీ విభాగం అలుపెరుగక శ్రమిస్తుందన్నారు. ఎన్నికలకు ఎంతో సమయం లేదు.

ఇప్పటి నుండే కమిటీలన్నింటినీ పూర్తి చేసుకుని ప్రజల్లోకి వెళ్లి డోర్ టూ డోర్ ప్రచారం చేయాలని, జగన్ రెడ్డి అరాచకాలను గడపగడపకూ వివరించాలన్నారు. కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ జగన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు రద్దు చేసి బీసీలు రాజకీయంగా ఎదగకుండా చేశారన్నారు. ప్రస్తుత



కాలంలో ఆస్తులు కలిగిన వారికి ఉండే గౌరవం వేరు. ఆ ఉద్దేశ్యంతో చంద్రబాబు భూమి కొనుగోలు పథకం ప్రవేశపెట్టి పేదలకు భూములు పంచితే, జగన్ బీసీల నుండి 8వేల ఎకరాల భూముల్ని లాక్కున్నారు. చదువుకుంటే ఎంతటి పేదరికంలో పెరిగినా భవిష్యత్ బాగుంటుందనే లక్ష్యంతో చంద్రబాబు విదేశీ విద్య, స్కిల్ డెవలప్ మెంట్, స్టడీసర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పెడితే జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి బీసీల పిల్లలు ఇక్కడే చదువుకోవాలి, ఉన్నత చదువులు ఎందుకు అనే పరిస్థితి కల్పించారు. పైగా నవరత్నాల పేరుతో నకిలీ రత్నాలను ప్రజల నెత్తిన రుద్దుతున్నారు. రూపాయి చేతిలో పెట్టి వంద రూపాయలు లాక్కుంటున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని, భవిష్యత్తులోనూ ప్రజలు చూడరన్నారు. బీసీలంతా ఏకమై, జగన్ రెడ్డిపై తిరుగబాటు చేసి బీసీల హక్కుల్ని, అస్థిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కారణంగానే ఓటర్లుగా ఉన్న బీసీలు ప్రస్తుతం రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారు. ఎన్టీఆర్ 20శాతంతో రిజర్వేషలు మొదలు పెడితే చంద్రబాబు 34శాతం వరకు పెంచారు. జగన్ రెడ్డి బీసీలను ఉద్ధరిస్తా, అండగా నిలుస్తానని చెప్పి.. రిజర్వేషన్లు కుదించి దగా చేశారు. పథకాలు రద్దు చేసి, అభివృద్ధి నాశనం చేసి ఇంకా బీసీలను ఉద్ధరిస్తానని చెప్పుకోవడం హాస్యాస్పదం. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే, బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మేలు జరుగుతుందన్నారు.

తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ ఎన్నికల యుద్ధంలో గెలవాలంటే ప్రచార యుద్ధంలో గెలవాలి. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం ప్రతి ఒక్కరి మీదా ఉంది. ఒంటిపై చొక్కా లేకుండా అయినా ఉన్నారేమో గానీ, చేతిలో ఫోన్, సోషల్ మీడియాలో అకౌంట్ లేనివారు ఎక్కడున్నారు.? అందుకే తెలుగుదేశం పార్టీ బీసీ విభాగంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని, తాము చేసే కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటుగా, జగన్ రెడ్డి అరాచకాలపైనా సోషల్ మీడియా వేధికగా ప్రచారం చేయాలి. జగన్ రెడ్డి బీసీలకు చేస్తున్న దగా, మోసాన్ని ప్రజలకు తెలియజేయడంలో 40శాతం జనాభా కలిగిన మనం మన బాధ్యతను గుర్తెరిగి పోరాటం చేయాలని, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేశ్ ఇచ్చిన సెల్ఫీ ఛాలెంజ్‌ను బీసీ విభాగం తరపున కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కమిటీలో సభ్యులుగా చేరిన వారితో శ్రీ కొల్లు రవీంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సగర సాధికార కమిటీ కన్వీనర్ జంపన శ్రీనివాస్, ముదిరాజ్ సాధికార కమిటీ కన్వీనర్ పి.ఎల్ రావు, సూర్య బలిజ సాధికార కమిటీ కన్వీనర్ రాళ్ల కొట్టు రాము, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ కోఆర్డినేటర్ సింహాద్రి కనకాచారి సగర ముదిరాజు సూర్య బలిజ సాధికార కమిటీల కోఆర్డినేటర్ కడలి గోపాలరావు సహా తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో శాంతిభద్రతలుపూర్తిగా క్షీణించాయి: వర్ల రామయ్య

రాష్ట్రంలో శాంతిభద్రతలుపూర్తిగా క్షీణించాయని, జగన్, ఆయన ప్రభుత్వం వాటినిర్వహణలో విఫలమయ్యారని, వాటిని ఎలా కాపాడాలో వారికి తెలియడంలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. ఇష్టమున్నవాళ్లను దగ్గరకు తీస్తా..ఇష్టంలేనివారిని తొక్కి అవతల పడేస్తానన్న ముఖ్యమంత్రి విధానం పాలెగాళ్ల పాలనకే పరిమితమని, ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజాస్వామ్యబద్ధంగానే నడవాలన్న ఆలోచనను విస్మరించి, చట్టానికి వ్యతిరేకంగా నడవడానికి వీల్లేదన్న వాస్తవం ముఖ్యమంత్రికి తెలియకపోవడమే శాంతిభద్రతల లేమికి ప్రధాన కారణమని ఆయన తేల్చిచెప్పారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "రాష్ట్రంలో కొందరు పోలీస్ అధికారులు వారిబాధ్యతల్ని విస్మరించారు. చట్టపరంగా, న్యాయ బద్ధంగా ఏపీ పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయడం మర్చిపోవడం చాలాబాధాకరం. వారి తీరు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ముఖ్యమంత్రి నాఇష్టమంటుంటే, మంత్రులు, ఆయనకు, సజ్జలకు భయపడి వారేంచెబితే అదే కరెక్టే అనే స్థితికి వచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం తెలియని సజ్జలలాంటి వ్యక్తి రాష్ట్రాన్ని శాసిస్తున్నాడు పరిపాలిస్తున్నాడు కాబట్టే రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. రాష్ట్రంలోని పరిస్థితుల్ని ఎలా ఎదుర్కోవాలో తెలియని సంకట స్థితిలో పోలీస్ శాఖ ఉంది.

యర్రగొండపాలెంలో చంద్రబాబుగారిని అడ్డుకోవడానికి మంత్రిసురేశ్ చేసిన విచిత్ర విన్యాసా లు పోలీసులకు కనిపించలేదా? మంత్రిపై ఫిర్యాదుచేస్తే ఎఫ్.ఐ.ఆర్ లోఆయన పేరు తీసేస్తారా ?

యర్రగొండపాలెంలో మాజీముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడి పర్యటనలో పోలీ సులు ఏంచేశారు? ప్రకాశంజిల్లా టూర్ కు వస్తున్నానని ఆయన ముందే చెప్పినప్పుడు డీజీపీ, పోలీసులు ఏంచేయాలి. ఆయనపర్యటనకు భగ్నం కలిగించేవారిని అదుపులోకి తీసు కోవాల్సిన బాధ్యత పోలీసులపై లేదా? మాజీముఖ్యమంత్రిని అడ్డుకునేవారిని అరెస్ట్ చేయా ల్సిన పనిలేదా? ఆపనికూడా సక్రమంగా చేయని పోలీసులు జీతాలు కట్ చేయాలి. చంద్రబాబు పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని ముందే, పోలీసులకు తెలియచేస్తే, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి చంద్రబాబుకి వ్యతిరేకంగా బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ, తన అనుచ రుల్ని పోగుచేసి, వారికి సారాయిపోస్తుంటే ప్రకాశంజిల్లా పోలీస యంత్రాంగం ఏంచేసింది? మంత్రి నల్లటీషర్టులు పంచి, నల్లబెలూన్లకు గాలికొడుతున్న విషయం, ప్లకార్డులపై చంద్రబాబుకి వ్యతిరేకంగా వినాదాలురాస్తున్నారని పోలీసులకు తెలియదా? అలాంటి సంఘవ్యతిరేక చర్యలకుపాల్పడుతున్న మంత్రిని అదుపులోకి తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? నలుగురుపోలీసులు మంత్రిని అడ్డుకుంటే, అతను అతని అనుచరులు బయటకువచ్చేవారా. .. చంద్రబాబుపై రాళ్లదాడిజరిగేదా? యర్రగొండపాలెం ఘటన చూశాక రాజేంద్రనాథ్ రెడ్డి డీజీగా పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. రాజేంద్రనాథ్‌రెడ్డి డీజీపీ అయ్యాకే పోలీసులు అధికార పార్టీ సేవలో తరించిపోతున్నారని చెప్పడానికి నిజంగా బాధపడుతున్నాం. ప్రకాశం జిల్లా పోలీస్ సక్రమంగా, కఠినంగా వ్యవహరించి ఉంటే మినిస్టర్ కల్లుతాగినకోతిలా చొక్కా విప్పి డాన్సులు వేస్తాడా? రోడ్లపై వీరంగంవేసిన మంత్రిని అరెస్ట్ చేయకుండా, టీడీపీవారిని అరెస్ట్ చేస్తారా? టీడీపీవాళ్లు మంత్రిపై సీ.ఆర్.పీ.సీ 154 కింద ఫిర్యాదుచేస్తే, ఎఫ్.ఐ.ఆర్ నుంచి మంత్రి పేరు తీసేసేహక్కు పోలీసులకు ఎవరిచ్చారు? మంత్రి పేరుతీసేసిన పోలీస్ అధికారిఅసమర్థుడు. అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మంత్రి నల్లచొక్కావేసుకోలేదు ..దాన్నివిప్పలేదు.. రోడ్లపై గెంతలేదు..ఆయనింటి నుంచి చంద్రబాబుని అడ్డుకోవడానికి ఎవరూ బయటకురాలేదు.. ఆయనింట్లో వారికి సారాయి అందించలేదు.. నల్లబెలూన్లు అందించలేదని మంత్రిపేరు ఎఫ్.ఐ.ఆర్ నుంచి తీసేసిన పోలీస్ అధికారి చెప్పగఃలడా? రేపు ఆ అధికారిపై మేంకోర్టుకు వెళ్తే, అతనేం సమాధానం చెబుతాడు? చంద్రబాబుగారిని అడ్డుకున్న సంఘటన రాత్రి 8గంటలసమయంలో జరిగింది. ఆరోజు మధ్యా హ్నం 3.45నిమిషాలకు నేను డీజీపీకి మెసేజ్ పెట్టాను.చంద్రబాబుకి వ్యతిరేకంగా కొన్ని అసాంఘిక శక్తులు అక్కడ మూగాయని, మంత్రి ఆధ్వర్యంలోనే అదంతా జరుగుతోందని మె సేజ్ పెట్టాను. అదిచూశాక



డీజీపీ ఏంచేయాలి? స్థానిక ఎస్పీని.అక్కడి పోలీస యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత డీజీకి లేదా? నేను పంపిన మెసేజ్ డీజీకి పంపామని కమాండ్ కంట్రోల్ వారు నాతో చెప్పారు. కానీ డీజీ నా సమాచారంపై స్పందించలేదు. డీజీకి పంపిన ట్టే అక్కడున్న ఎస్పీకి కూడా మెసేజ్ పెట్టాను..కానీ ఆమెకూడా స్పందించలేదు. అందుకే అంటున్నాం.. కొందరు పోలీస్ అధికారులు అధికారపార్టీసేవలో తరిస్తున్నారని.

చంద్రబాబుగారి పల్నాడుపర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న అపశ్రుతి తలెత్తి నా, డీజీపా హైకోర్టుకు సమాధానం చెప్పాల్సి వస్తుంది. మాజీముఖ్యమంత్రి పర్యటనలో, పోలీస్ శాఖ నుంచి ఏ తప్పుజరిగినా డీజీపీపై హైకోర్ట్ లో రిట్ ఆఫ్ మాండమస్ వేస్తాం. ఆయన పనితీరు ఆయనకు కోర్టుద్వారానే చెప్పిస్తాం.

నేటినుంచి మూడ్రోజులపాటు జరగబోయే చంద్రబాబుగారి పల్నాడు పర్యటనలో శాంతిభద్రత లకు సంబంధించి చిన్న సమస్య తలెత్తినా, ఆయనపర్యటనకు చిన్నఆటంకం కలిగినా డీజీపై హైకోర్ట్ లో రిట్ వేస్తాం. డీజీపై హైకోర్ట్ లో రిట్ ఆఫ మాండమస్ వేసి, మొదటినుంచీ శాంతిభద్రతల నిర్వహణలో ఘోరంగా విఫలమైన ఆయన పనితీరుని కోర్టు ముందు ఉంచు తాం. చంద్రబాబుగారిని వైజాగ్ విమానాశ్రయంలో ఎలా అడ్డుకున్నారో.. అనపర్తిలో 7కిలోమీ టర్లు ఎందుకు నడిపించారో.

యర్రగొండపాలెంలో ఎలా ఫెయిల్ అయ్యారో అన్నింటినీ ఆధారా లతో సహా కోర్టుముందు ఉంచుతాం. ఎలాంటి ఇబ్బంది లేకుండా చంద్రబాబుగారి పర్యటన సజావుగా, సక్రమంగా జరిపించాల్సిన బాధ్యత డీజీదే. పరిస్థితి హైకోర్టు వరకు తెచ్చుకోవద్దని కూడా డీజీపీకి హితవు పలుకుతున్నాం. ఏకపక్షంగా వెళ్లమని చెబుతున్న ముఖ్యమంత్రికి కూడా డీజీపీ తన బాధ్య తలు, విధినిర్వహణ ఏమిటో చెబితే ఆయనకే మంచిదని రామయ్య ఎద్దేవా చేశారు.

## పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు: దేవినేని ఉమా



అంతర్రాష్ట్ర వివాదాల్లో పోలవరం కేసులు, వంశధార ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులో పెండింగ్ కేసులు గురించి వస్తే ముఖ్యమంత్రి వాళ్లను కలిసే తీరికలేదు సమీక్షించే సోయలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు గతంలో కలిసి ప్రభుత్వపరంగా సలహాలు సూచనలు తీసుకునే వాళ్ళు పోలవరాన్ని ఉద్దేశపూర్వకంగా గోదావరిలో ముంచేశారన్నారు. రివర్స్ డ్రామాలాడి జరుగుతున్న పనులు క్యాన్సిల్ చేసి ప్రాజెక్టుని గోదావరిలో ముంచేశాడు. నిర్వాసితులకు 5లక్షల ఇస్తానన్నావు.. 500 కోట్లు జీవో అన్నావు జీవో ఎక్కడుందో తెలియదని ఘాటుగా విమర్శించారు. నిర్వాసితులకు ఏమైనా జాగ్రత్తలు బాధ్యతలు తీసుకున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇరిగేషన్ మంత్రికి లేదని, కొత్తూరు తాడేపల్లి పోలవరం కెనాల్ వద్ద మట్టిని పందికొక్కుల దోచేశారని, 500 కోట్లు ఎమ్మెల్యే అనుచరులు దోచేశారని ఒక ప్రధాన పత్రికలో రాస్తే దానికి సమాధానం లేదని, పత్రికలతో పాటు విజిలెన్స్ ఎంక్వైరీలో కూడా కొంతమేర వచ్చాయి పూర్తిస్థాయిలో రాలేదని అన్నారు.

## కుప్పంలో పెట్రేగిపోయిన పోలీసులు

**ఎన్‌కౌంటర్ చేస్తామంటూ టీడీపీ కార్యకర్తకు ఎస్ఐ బెదిరింపులు**

కుప్పంలో టీడీపీ కార్యకర్త గజేంద్రను రామకుప్పం ఎస్ఐ కృష్ణ తీవ్రంగా బెదిరించారు. తాను పెట్టిన కేసు రిజిస్టర్ చేయమని అడిగినందుకు గజేంద్రపై ఎస్ ఐ బూతులతో విరుచుకుపడ్డారు. రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని, దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరించిన ఎస్ఐ హెచ్చరించారు. రాయలేని భాషలో తిట్ల దండకం అందుకున్నారు. ఈ ఫోను సంభాషణ వైరల్ గా మారింది. పోలీసుల వేధింపులపై టిడిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న జగన్: ప్రత్తిపాటి పుల్లారావు

జగన్ పాలన, రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ అని మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక్క అవకాశం ఇవ్వండి అని వైఎస్ జగన్ ప్రజలను అర్థించి, అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉన్న అన్ని అవకాశాలను హరించి వేశారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి "ఇదేమి ఖర్మ కార్యక్రమంలో" భాగంగా "రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ పేర్కొన్నారు. చిలకలూరిపేట రూరల్ మండలంలోని, గోపాళంవారి పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని" నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం



మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి గోపాళంవారి పాలెం గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా, మాలేపల్లెలో ప్రతి ఇంటికి పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ఆ తర్వాత గ్రామ నడి సెంటర్లో "ఇదేమి ఖర్మ కార్యక్రమంలో" భాగంగా "రచ్చబండ కార్యక్రమంలో" పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పార్టీని బలోపేతం చేసుకుందాం: తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం మంగళవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీరులపాడు మండలాలకు చెందిన క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, ఐ టీడీపీ నేతలు, ఆర్ టీ ఎస్ విభాగ శిక్షకులు, ఓటర్ హౌస్ మ్యాపింగ్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలింగ్ బూత్ కన్వీనర్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు.

# త్వరలోనే సరికొత్త సంక్షేమ పధకాలు ప్రకటిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన భారీ బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ వస్తేనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.పేదరికం లేని సమాజం నిర్మించాలి అనేది నా జీవితాశయం. నిరుపేదలకు తెలుగు దేశం పార్టీ జెండా అండగా ఉంటుంది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. వివేకా హత్యలో ఏం జరిగిందో ప్రజలు ఇప్పుడు చూస్తున్నారు. జగన్ బాబాయ్ ను చంపి నాపై ఆరోపణలు చేశారు. నేను ఎన్నికల సమయంలో చాలా క్షోభ పడ్డాను. నాపై తప్పుడు ఆరోపణలు చేశారు. సానుభూతి సంపాదించారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కోడికత్తి డ్రామా ఆడిన కోడికత్తి కమల హాసన్ ఇప్పుడు ఆ కేసుపై ఏం సమాధానం చెపుతాడు. చేయని నేరానికి నాపై ఆరోపణలు చేస్తే నేను ఎంత బాధపడి ఉంటాను. పింక్ డైమండ్ విషయంలో కూడా ఇలాంటి తప్పుడు ఆరోపణలే చేశారు. నాడు డ్రామాలు ఆడి ప్రజలను నమ్మించిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. తెలుగు దేశం అంటేనే సంక్షేమం. మన ప్రభుత్వ విధానాల వల్ల సంపద సృష్టి జరిగింది.4 ఏళ్లలో జగన్ ఒక్క పని చేశాడా? హైదరాబాద్ లో నాడు మనం చేసిన అభివృద్ధిని తరువాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించాయి. అందుకే హైదరాబాద్ ఇప్పుడు అంత అభివృద్ధి చెందింది అని చెప్పారు.
అధికారంలోకి రావడంతోనే విధ్వంసంతోనే జగన్ పాలన ప్రారంభించాడు. ఇక్కడ ఒక ఎమ్మెల్యే ఉన్నాడు...మనం వస్తుంటే మనకు వ్యతిరేకంగా ఫ్లెక్స్ లు పెట్టాడు ఇది మంచి పద్ధతి కాదు. ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలి. నాడు నేను పాదయాత్రకు అడ్డుపడి ఉంటే జగన్ ఊరూరా తిరిగి ముద్దులు పెట్టేవాడా? అని ప్రశ్నించారు. జగన్ అందరి జీవితాలు నాశనం చేశాడు. రూ. 10 ఇచ్చి 100 దోచేశాడు అని చంద్రబాబు విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతాయి. ట్యాక్సులు పెంచితేనే కదా? దేశంలో పెట్రోలు ధరలు, డీజిల్ ధరలు పెరగడం వల్లనే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. రూ.600 ఉండే వంట గ్యాస్ రూ.1200 అయ్యింది. నాడు నేను దీపం పథకం ద్వారా గ్యాస్ ఇచ్చాను. ఇప్పుడు మీ దీపం ఆర్పింది ఈ సైకో సోలార్ విద్యుత్ పెంపు ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గించవచ్చు. మన ప్రభుత్వం ఉండి ఉంటే కరెంట్ చార్జీలు తగ్గించేవాళ్లం. 5 ఏళ్లు పాటుమనం విద్యుత్ చార్జీలు పెంచలేదు. జగన్ 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచాడు. అన్ని పన్నులు పెంచి 10 ఇచ్చి 100 దోస్తున్నాడు జగన్ రెడ్డి అని విమర్శించారు. మీ ఇంటి మీద జగన్ స్టిక్కర్ ఏంటి? మీ అనుమతి ఉందా స్టిక్కర్ వేయడానికి?జగన్ ఇంటి మీద మీ బొమ్మ వేస్తే ఒప్పుకుంటాడా? పోలీసుల ఇంటి మీద మీ బొమ్మ వేస్తే ఒప్పుకుంటారా? మన ఇంటి మీద వీళ్ల బొమ్మలు ఏంటి? ఆ స్టిక్కర్లు తీసేయండి. ఇంటికి వాళ్లు బొమ్మ అంటిస్తే మనం వాళ్ల మొహం పై బొమ్మ వేస్తామని చెప్పండి. పట్టాదారు పుస్తకాలపై, సర్వే రాళ్లపైనా జగన్ బొమ్మ ఏంటి. ఆ సైకో బొమ్మ మనకెందుకు? ఆ బొమ్మ చూస్తే మనకు బాబాయ్ కేసే గుర్తుకు వస్తుంది. ఇలాంటి పాలనతో సమాజాన్ని నాశనం చేస్తుంటే మనం ఓర్చుకోవాలా? అని ప్రశ్నించారు.

**దళితద్రోహి జగన్మోహనరెడ్డి**

మొన్న యర్రగొండ పాలెం వెళితే సాక్షాత్తూ మంత్రే నాపై దాడి చేశాడు. దాడిలో నన్ను కాపాడబోయి ఎన్ఎస్జి కమాండో గాయపడ్డాడు.
ఏకంగా మంత్రి నాపై రౌడీయిజం చేయడం ప్రభుత్వ కుట్ర కాదా? మీరు రౌడీయిజం చేస్తే మనం పారిపోవాలా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఎస్సీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగు దేశం. ఎస్సీలకు కమిషన్ తెచ్చింది. ఎస్సీలకు ఫైనాన్స్ కమిషన్ తెచ్చిన పార్టీ టీడీపీ. ఎస్సీ నేతకు ఆర్థిక శాఖ మంత్రిగా చేసిన పార్టీ టీడీపీ. ఎస్సీల పథకానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ సొంత పేరు పెట్టుకున్నాడు. నిజమైన దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి. అని పేర్కొన్నారు. బిసిలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతం చేసింది జగన్ మోహన్ రెడ్డి. . ఎస్సీలకు, బిసిలకు, మైనారిటీలకు జగన్ ఒక్క కార్యక్రమం అయినా ఇచ్చాడా? ఏం ఘన కార్య చేశాడు అని స్టిక్కర్లు వేసుకుంటున్నాడు? గూగుల్ లో జగన్ అని కొడితే 6093 నెంబర్ వచ్చే ఖైదీ ఫోటో మేం ఇళ్లో పెట్టుకోవాలా? అని ప్రశ్నిందారు. జగన్ 4 ఏళ్లలో రూ. 2లక్షల కోట్లు సంపాదించాడు. . జగన్ ఈ నియోజకవర్గంలో ఇసుక దందా ద్వారా నెలకు 20 కోట్లు దోచుకుంటున్నాడు. ఎమ్మెల్యే నెలకు 20 కోట్లు జగన్ కు ఇసుకదందాలో చెల్లిస్తున్నాడు. నియోజవకవర్గంలో ఇసుద దందా అంతా ఎమ్మెల్యే ద్వారా నడుస్తోంది. కృష్ణానదిలో రోడ్డు వేసి మరీ ఇసుక దోపిడీ చేస్తున్నారు.
మద్యం దుకాణాల్లో ఆన్లైన్ లో పేమెంట్ ఎందుకు తీసుకోవడం లేదు. డబ్బు అంతా ఎటుపోతుందన్నారు.

**సంపద సృష్టి**

సంపద సృష్టితో పాటు ఆ సంపదను పేదలకు చేర్చడం కూడా ముఖ్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో నేషనల్ హైవే రోడ్లు బాగున్నాయి. కానీ రాష్ట్ర రహదారులు బాలేదు. దీనికి కారణం ఎవరు సైకో సిఎం జగనే కదా ? జగన్ ఒక్క ఇల్లు కట్టాడా? మనం కట్టిన టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోయాయి. కానీ జగన్ ఆస్తులు మాత్రం పెరిగాయి. దేశంలో అందరి సిఎంల కంటే జగన్ ఆస్తి ఎక్కువ. జగన్ ఆస్తి 510 కోట్లు
. జగన్ సైకో సి2 కంపెనీ నడుపుతున్నాడు. అంటే సైకో కరప్షన్ అండ్ క్రైం కంపెనీ అని విమర్శించారు. జగన్ ను నమ్ముకున్న పోలీసులూ జాగ్రత్త. బాబాయినే గొడ్డలిపోటు పొడిచాడు. పోటు పొడిచిన బాబాయి జైలుకు పోయాడు. . జగన్ ను నమ్ముకున్న వాళ్లు జైలుకుపోతారు. ఈ విషయం పోలీసులు గుర్తుపెట్టుకోవాలి అని హెచ్చరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాడు 2750 కోట్లతో సాగునీటి ప్రాజెక్టుల, లిఫ్ట్ లపై ఖర్చు పెట్టాను. కృష్ణా డెల్టా ఆధునీకరణ కోసం 470 కోట్లు పెట్టాను. పట్టిసీమ 10 నెలల్లో పూర్తి చేసి సాగునీటి సమస్య లేకుండా చేశాను. కొండవీడు వాగు తో ఇబ్బంది లేకుండా 237 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాను. నాగార్జున సాగర్ కాలువల ఆధునీకరణ పనులు చేశాం అని వివరించారు.

**దోపిడీ సోమ్మంతా కక్కిస్తా**

పెదకూరపాడు నియోజవర్గంలో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతోంది. దోపిడీ చేసింది అంతా కక్కిస్తా. పర్యావరణానికి నష్టం వస్తుందని చెపుతున్నా, ఇసుక తవ్వకాలు ఆపడం లేదు. నెలకు రూ. 20 కోట్లు ఇసుక సొమ్ము తాడేపల్లికి చెల్లిస్తున్నారు. అంటే ఎంత దోపిడీ అవుతుందో చూడండి అని చంద్రబాబు చెప్పారు. రేషన్ బండి వెనుక బండి పెట్టి బియ్యం సేకరించి అక్రమంగా తరలిస్తున్నారు. గోదావరి నీళ్లు పెన్నాకు తీసుకుపోవాలని, ఈ ప్రాంతంలో పనులకు శంకుస్థాపన చేశాను. టెండర్లు పిలిచాను. కానీ ఆపనులు కూడా ఆపేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు.



## గ్రామీణ సమస్యలన్నింటికి పరిష్కారం

నారా లోకేష్ వెల్లడి

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం బాపులదొడ్డి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో వాటర్ ట్యాంక్ పగిలిపోవడంతో, నీళ్లు సరిగా రావడం లేదు. గ్రామంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజిలను శుభ్రం చేయడం లేదు. రేషన్ బళ్ల ద్వారా బియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదు. వాడకపోయినా కరెంటు బిల్లులు భారీగా వేస్తున్నారు.టిడిపి అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు అందించాలని రూ.22వేల కోట్లతో ఎన్టీఆర్ జలసిరి పథకానికి శ్రీకారం చుడితే, వైసిపి ప్రభుత్వం వచ్చాక దానిని నిర్వీర్యం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎక్కడా తట్ట మట్టివేసిన పాపాన పోలేదు. .వైసిపి ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో 8సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజల నడ్డి విరిచారు అని విమర్శించారు.

## వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు

నారా లోకేష్ హామీ

టీడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం. పులికనుమ ద్వారా రైతులకు సాగునీరందించేలా చర్యలు తీసుకుంటాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం పీకలబెట్ట గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. జుమ్మాలదిన్నె చెరువునుంచి పైపులైను ద్వారా నీళ్ల స్టోరేజ్ ట్యాంకుకు నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలి. పులికనుమ కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని వారు కోరారు. వారి సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. గ్రామాల్లో ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వలని అసమర్థ ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతోందని విమర్శించారు.

## కోసిగి లో డిగ్రీ కళాశాల ఏర్పాటు

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక కోసిగిలో డిగ్రీ కళాశాలను నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం కోసిగి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది.వేసవికాలంలో తాగునీటికి మేం పడే ఇబ్బందులు వర్ణనాతీతం. వ్యవసాయానికి సాగునీరు కూడా అందడం లేదు. కోసిగిలో డిగ్రీ కళాశాల నిర్మించండి. టిడిపి అధికారం లోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి అనివారు కోరారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యే దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదు. ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు పులికనుమ కెనాల్ నిర్మిస్తే, వైసిపి నేతలు ఆ నీటిని చేపలు, రొయ్యల చెరువులకోసం వాడుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోసిగికి తాగు, సాగునీరందించేలా చర్యలు తీసుకుంటాం. కోసిగిలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి గతంలో జిఓ ఇస్తే, వైసిపి ప్రభుత్వం అమలుచేయలేదని లోకేష్ విమర్శించారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని చర్లపల్లి జైలుకి పంపుతాయి. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలను పోయి టిడిపి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

## గడిచిన నాలుగేళ్ళలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసిన వైసిపి

'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి



జామి మండలం, రామబద్రపురం అగ్రహారం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏర్ర కృష్ణ మరియు దాసరి సత్యం, ఎర్ర అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ ఎర్ర శ్రీను, మాజీ సర్పంచ్ పత్రి వాసు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము" ను రామబద్రపురం అగ్రహారం గ్రామంలో రాష్ట్ర ప్రజలపైన వైసీపీ ప్రభుత్వం మోపిన, పెంచిన నిత్యావసరాల సరుకుల ధరలు, వంట గ్యాస్, కరెంట్ బిల్లు వంటి వాటిపైన ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. జాగరంలో ఉన్న మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం రామబద్రపురం అగ్రహారం గ్రామంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను పట్టణంలోని ప్రజలకు వివరిస్తూ, గడిచిన నాలుగేళ్ళ కాలంలో ఈ వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఆదేవిధంగా ఏడు సార్లు కరెంట్ బిల్లును పెంచడం జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో 600 ఉంటే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వంట గ్యాస్ ను 1100-1200 చేసిందన్నారు. అంతేకాకుండా అర్హత కలిగిన ప్రతీ నిరుపేదవాడికి సొంత ఇల్లు కట్టుకోవాలనే ఆశయంతో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ గృహ పథకం ఏర్పాటు చేసి, అతి తక్కువ ధరకే నాణ్యతమైన ఇసుకను ఇచ్చామని అన్నారు.

## వేపాడలో గ్రామోత్సవంలో పాల్గొన్న కోళ్ల లలితకుమారి



వేపాడ మండలం, దబ్బిరాజుపేట గ్రామంలోని గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి పండుగ మహోత్సవం సందర్భంగా దబ్బరాజుపేట గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కోన సత్యం ఆహ్వానం మేరకు శృంగవర పుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్య నిర్వ హక కార్యదర్శి కోళ్ల బాలాజీఅప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం శ్రీ దుర్గాల మ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి ఆల యములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, వేపాడ టీడీపీ మండల ప్రధాన కార్య దర్శి కొట్యాడ రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపి నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



తెలుగుదేశం పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి అధ్యక్షతన ఉదయం మరియు మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లు గా లక్కవరపుకోట టిడిపి కార్యాలయం నందు శృంగవరపుకోట నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు, మండల, గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమా వేశానికి ఇంటిగ్రేటెడ్ శిక్షణ ట్రైనర్స్‌గా విశాఖ పార్లమెంటరీ ఐటీడీపీ అధ్యక్షులు / ఐటీపీడీ ట్రైనర్ కోట నరేష్, ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్, రియల్ టైం స్టేటజి పార్లమెంట్ కోఆర్డినేటర్లు / ఆర్టీఎస్ ట్రైనర్ మహమ్మద్ గౌస్, టెక్నికల్ కో ఆర్డినేటర్ గొల్లు వినీత్ లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిం చుకుంటూ పార్టీ రూపొందించిన యాప్లను సక్రమంగా వినియోగిస్తూ, సోషల్ మీడియా లో దూసుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు మరియు లోకేషలు నూతన టెక్నాలజీని పార్టీ సేవలకు వినియోగిస్తూ మనఅందరికీ అందుబాటులోకి తీసుకు వచ్చారని ఆ టెక్నాలజీని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మక జయకృష్ణ



సీతంపేట మండలం సిలగం పంచాయతీ సీలగం గ్రామం, శ్రీపురం, ఇతమను గూడజొడుమను గూడలి గ్రామలలో నియోజకవర్గ ఇంచార్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గ్రామస్థులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాకు అభివృద్ధి జరిగేదని.మాకు ఉపాధికల్పన కూడా ఉండేదని. మా పిల్లలకి కూడా భవిష్యత్తు టీడీపీనే అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో మాకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణతో విన్నవించుకున్నారు.




కేంద్ర పార్టీ ఆదేశాలు మేరకు కురుపాం నియోజకవర్గం 5 మండలాల ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమము దినమేరంగిలో జరిగినది.ఈ కార్య క్రమానికి శాసనమండలి సభ్యులు విజయ రామరాజు ఇంచార్జి జగదీశ్వరి, ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమములో మండలపార్టీ అధ్యక్షులు, కురుపాం పోల్ కోఆర్డినేటం,అరకు పార్లమెంట్ ట్రైనింగ్ ఇంచార్జిలు ,క్లస్టర్,యూనిట్ ,బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.



పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సీతానగరం మండలం చెల్లంనాయుడు వలస పంచాయతీ లో "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది .

## మే 3న జరిగే రాస్తారోకోను జయప్రదం చేయండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధా నాలను విరమించు కోవాలని కేంద్ర సంస్థ లకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మే మూడవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రాస్తా రోకోకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు నిచ్చింది. ఈ మేరకు మంగళవారం ఉదయం విజయవాడలోని ప్రెస్‌క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్య క్షతన భాగస్వామ్య రైతు సంఘాల, ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు హక్కుగా భావించే విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలన్నారు. 32 మంది బలిదానాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయాలని నిర్ణయించడం దారుణమన్నారు. ఉక్కు ఫ్యాక్ట రీ కార్మిక వర్గం 803 రోజులుగా పోరాటం సాగిస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ చైర్మన్ సి.హెచ్ నరసింగరావు మాట్లాడుతూ... స్టీల్ ప్లాంట్ 2022 వరకు ప్రతి ఏడాది రూ.950 కోట్ల లాభాన్ని అర్జించిందని ఇప్పటివరకు కేంద్ర ప్రభు త్వానికి రూ.50వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.15,000 కోట్లు పన్నుల రూపంలో చెల్లించడం జరిగిందన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> సొంత ఇళ్లు కట్టుకునే సామాన్యులకు అసలు ఇసుక ఎక్కడా దొరకడం లేదు. రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రాలకు ఇసుక మాఫియా ద్వారా లక్షల టన్నులు ఇసుక తరలిపోతుంది. పట్టించేకునే నాధుడు లేనే లేదు.
>
> - బడేటి చంటి.ఏలూరు టిడిపి ఇంచార్జి

## రైతుల్ని నట్టేట ముంచిన వైసీపీ : మాజీ మంత్రి గొల్లపల్లి

రైతన్న ను వైస్సార్సీపీ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నాశనం అయిపోయిన వ్యవసాయ ప్రాంతాలు కడలి, అరవ పాలెం, తూర్పు పోలం, ప్రాంతాల్లోమాజీమంత్రి గొల్లపల్లి సందర్శించి రైతు కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ద్వారా టార్గెట్ లేదు అని కొను గోలు చెయ్యకపోవటం వల్ల. ఇటీవల కురిసిన వర్షాల కు నూర్చి రాసులుగా పోసిన ధాన్యం పూర్తిగా తడిచి పోయి ధాన్యం మొలకెత్తిందని ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదు అని అన్నారు. కనీసం పశు గ్రాసం కూడా లేకుండా పోయిందని, గత సార్వ పంట ను 90% మంది రైతులు క్రాఫ్ హాలి డే గా ప్రకటించ గా, పండించి అమ్ముకున్న 10% రైతులకు ఇప్పటి వరకు ధాన్యం బకాయిలు ఇవ్వలేదని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఎకరానికి 45 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చిన సమయానికి



అకాల వర్షాలు, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వందలాది ఎకరాల రైతులు, కవులు రైతులు తీవ్రంగా నష్టపోయా రని ప్రభుత్వం స్పందించి తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలని, రైతులకు నష్టపరిహారం వెంట నే చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీమంత్రి గొల్ల పల్లి డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలకు తాళాలు వేసుకోవడం మంచిదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడలి శ్రీనివాసరావు, మేడిచెర్ల బాబులు, గాలిదేవర వెంకన్నబాబు, చింతా కనకరాజు, పెంటయ్య తాడి శ్రీనివాసరావు, పోతురాజు బూరియ్య, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు ఏలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి)గారి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయం నందు ఇంటి గ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ పరిశీలుకులు కాశీ నవీన్ కుమార్, పాలి ప్రసాద్. ఉప్పాల జగదీష్ బాబు మరియు క్లస్టర్ ఇంచార్జ్ లు, డివిజన్ ఇంచార్జ్ ను, బూత్ ఎజంట్ లు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న గన్ని వీరాంజనేయులు



గణపవరం మండలం అర్ధవరం గ్రామం లో జరిగిన ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి, రచ్చ బండ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొ న్నారు. ఇంటింటికీ తిరుగుతూ వారి సమ స్యలు తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనాలో గన్ని నమోదు చేశారు. జగన్ రెడ్డి ప్రభు త్వంలో వ్యవసాయ రంగం కుదేల యింది. రైతులు పంట చేతికొచ్చినా ఇప్పటి కీ గోనె సంచులు సప్లై చేయలేని దూస్తితి ప్రభుత్వా నిది. సంచులు వచ్చినా ముందుగా నమోదు చేసుకున్న రైతులకు కాకుండా వైకాపా పెత్తందార్లకు సంచులు మళ్ళించడం దారు ణం. ప్రభుత్వంలో సంక్షేమం మాటున పేద ల దోపిడీ జరుగుతుంది.

జగన్‌కు ఎంతసే పూ తన బందువులును కేసులలో నుంచి బయట పడేయడానికి సమయం సరిపోతుంది. పాలనకు సమయం లేదు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి రామకృష్ణం రాజు, యాళ్ళ సుబ్బారావు, అద్దేపల్లి శ్రీనివాస సత్యనారా యణరాజు, వివిధ హెూదాలలో ఉన్న టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



గోపాలపురం నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జ్ లు యూనిట్ ఇన్చార్జిలు మరియు భూత్ ఇన్చార్జిలు మరియు మండల కమిటీ నాయకులు,గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు.

## అగ్ని ప్రమాద బాధితులకు సహాయం



వేలేరుపాడు మండలం. కన్నాయిగుట్ట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదం వలన ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యి నిరాశ్రయులైన సుమారు 30 కుటుంబాల వారిని కుక్కునూర్ మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి. నాగు సూచనలు మేరకు గూంజన్ స్వచ్ఛంద సంస్థ తరుపున సహాయం నిత్యవసర సరుకులు,బట్టలు, బియ్యం,కందిపప్పు, వగైరా పోలవరం నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్,ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గొంది నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి శాఖమూరి సంజీవులు, కురిమెల్ల సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు,కొమ్మనా వెంకటేశ్వరావు,కరుటూరి. రాధాకృష్ణ, త్రిమూర్తులు, సలీమ్, వెంకన్న, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చెత్త పన్నుల ప్రభుత్వం పోవాలి

తోట సీతారామలక్ష్మి



భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నరసయ్యఅగ్రహారం 5 వార్డులో నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ధరల నియంత్రణ ఉండేదని అధిక పన్నువసూలు ఉండేవి కావని ప్రస్తుత జగన్ పాలన అదుపుతప్పి అధిక పన్నులతో పేద మధ్య తరగతి ప్రజానీకాన్ని ఇబ్బంది పెడుతూ చెత్తపై పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వం పోయి తిరిగి చంద్రబాబు ప్రభుత్వం రావాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని విద్యుత్ ఇంధన ధరలను పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్నారని జగన్ ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈకార్యక్రమంలో డ్వాక్రా అంగన్వాడి సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ నాయకులు గంటా త్రిమూర్తులు మద్దుల రాము మాదాసు కనకదుర్గ ఎండి షబీనా సయ్యద్ నశీమా బేగం పచ్చమట్ల సూర్యనారాయణరాజు వేమవరపు శ్రీనివాస్ విన్నకోట వినాయక్ ఐఎఎస్ యాదవ్ తిప్పా బాలముత్యం గూడూరి సుబ్బారావు బొత్స వెంకటరమణ మిర్తిపాటి గున్నేశ్వరరావు భూపతిరాజు బుజ్జిరాజు మల్లుపలస రాము ఎలమంచిలి శ్రీనివాస్ దొంగ వెంకటేశ్వరరావు వేదునూరి గంగాధర్ మరపట్ల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి అన్నా ఆదేశాల మేరకు పెనుకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కె లీలావతి అక్క మరియు టీడీపి నాయకులు, కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరించడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

"టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు దురాలోచన చేయలేదు. ప్రతిపక్ష పార్టీ వారిని ఏ రోజూ ఇబ్బంది పెట్టలేదు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ నాలుగు సంవత్సరాల కాలంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారు."
– ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి





దేవదత్‌కు తమ సమస్యలు తెలుపుతున్న రాజవరం రైతులు

## దేవదత్‌ని కలిసిన రైతులు

రాజవరం గ్రామానికి చెందిన చిన్న, సన్నకారు రైతులు మంగళవారం తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శావల దేవదత్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పులు తెచ్చి వ్యవసాయం చేశామని, తీర్చేందుకు మరోచోట అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దేవదత్ మాట్లాడుతూ ప్రభుత్వం రాజవరం రైతులను ఆదుకోవాలని, లేదంటే రోడ్డెక్కి పోరాటాలు చేపడతామన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## జగనన్న కాలనీల్లో కనీస వసతులు కరవు



వసతులు లేని జగనన్న కాలనీలను చూపిస్తున్న దేవదత్

తిరువూరు శివారులో జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో కనీస వసతులు కూడా లేవని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శావల దేవదత్ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక జగనన్న కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెల్ఫీ చాలెంజ్ చేస్తూ జగనన్న కాలనీకి కూతవేటు దూరంలో వున్న టిడ్కో ఇళ్లను 10% పూర్తి చేయలేక, ఆర్భాటంగా ప్రకటించి, కట్టలేక ప్రభుత్వం ఆపసోపాలు పడుతోందని అన్నారు. 10,000 కొత్త ఇళ్ళు కాదుగదా, చాలీచాలకుండా సెంటు స్థలంలో కట్టిస్తున్న ఈ కాలనీలను అయినా పూర్తి చేయగలవా' అని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు.



ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ నాయకులు

## విజయవాడ 'సెంట్రల్'లో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని వాంబే కాలనీలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో చెత్త పన్ను కట్టవద్దని స్టిక్కర్లు అంటించారు. ఆయన మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారన్నారు. రాబోయే ఎన్నికల్లో 'సైకో పోవాలి- సైకిల్ రావాలి' అని ప్రజలంతా చంద్రబాబుకి మద్దతు పలకాలని, బొండా ఉమామహేశ్వరరావుని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులు సింగం వెంకన్న, బెజవాడ తిరుపతి గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, డివిజన్ మహిళా అధ్యక్షులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శత జయంతి సభా ప్రాంగణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న టీడీపీ నేతలు

మహనీయుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు మే 28న జరుగనున్నాయి. ఎన్టీఆర్ శత జయంతి సభ, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ నేతృత్వంలో "ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు, ఎన్టీఆర్ అసెంబ్లీ ప్రసంగాలు" పుస్తకావిష్కరణ జరుగనుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం తాడిగడపవంద అడుగుల రోడ్‌లో సభా ప్రాంగణానికి టీడీపీ నేతలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ శత జయంతి కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఒక చరిత్ర సృష్టించారని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు వెంకట నారాయణ రచించిన "ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు అసెంబ్లీ ప్రసంగాలు" పుస్తకం ఆవిష్కరణ ఉంటుందన్నారు. వెబ్‌సైట్, సావనీర్ హైదరాబాద్‌లో త్వరలోనే ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈ సభకు చంద్రబాబు, రజనీకాంత్, బాలకృష్ణ పాల్గొంటారన్నారు. ఎన్టీఆర్ యాప్‌ను నారా లోకేష్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

**ఎన్టీఆర్ అంటేనే ఒక చరిత్ర: కొనకళ్ల నారాయణ**

ఎన్టీఆర్ అంటేనే ఒక చరిత్ర అని.. సినిమా, రాజకీయ రంగాల్లో ప్రత్యేక శైలి ఆయనదని తెలిపారు. చరిత్రలో గుర్తు ఉండిపోయేలా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు.

**సినీ, రాజకీయ రంగాల్లో రారాజు ఎన్టీఆర్: దేవినేని ఉమ**

సినీ, రాజకీయ రంగాల్లో రారాజు ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో సీఎం అయిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. వంద సభలు నిర్వహించి, మే 28 శత జయంతిని గొప్పగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఆ ముగ్గురని ఒకేసారి చూడటం..: బోడె ప్రసాద్**

తన నియోజకవర్గంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు, బాలకృష్ణ, రజనీకాంత్ ఒకే వేదిక మీద చూడటం కనుల విందుగా ఉంటుందన్నారు.

## చంద్రబాబు పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి



పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన టీడీపీ నేతలు

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటనకు అనుమతి ఇవ్వాలని, పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేయాలని కోరుతూ నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ నేత జమినేని వందనదేవి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్.కి, ఎస్పీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లిలో చంద్రబాబు 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమానికి వస్తున్నట్లు తెలిపారు. పటిష్ఠ భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పచ్చ సుధీర్, మందడి కాళీ, ప్రసాద్, గణంనేని శ్రీనివాస్, కడియం కోటి సుబ్బారావు, మాబు, చింతిరాల బాలు, గిద్దల వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల హరికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం



టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనకు పార్టీ శ్రేణులు సర్వం సిద్ధం చేశాయి. పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి లో మంగళవారం సాయంత్రం రోడ్ షో మొదలవుతుంది. ఎనిమిది గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుంది. ఏర్పాట్లని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న రైతులను పరామర్శించిన వర్ల



అకాల వర్షాలతో పంట నష్టపోయిన తోట్లవల్లూరు మండలంలోని వల్లూరుపాలెంలో రైతులను మంగళవారం పామర్రు నియోజవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమక్షంలోనే అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా పంటను భద్రపరచుకోవడానికి పట్టాలు ఇచ్చేవరకు మీ అందరికీ అండగా ఉంటానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండలం తెలుగు రైతు అధ్యక్షులు నెక్కలపూడి మురళి, చెన్నుపాటి శ్రీధర్, వల్లూరుపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు ఈడే వాసు, కనగాల వాసు, జుజ్జువరపు సంసాన్ తదితర నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాల ఫ్రోటోలు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



కోటమిట్ట షాది మంజిల్ పై కలెక్టర్ మేయర్ చొరవ తీసుకుని ఈ షాదీ మంజిల్ బుకింగ్ ఆన్లైన్ విధానంలోకి తీసుకురావాలి. లేని పక్షంలో ఆన్లైన్ విధానంలో వచ్చేంత వరకు టిడిపి నిరంతరం పోరాడుతూనే ఉంటుంది.
– సాబీర్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి

## కోవూరులో జరుగుతున్న సంఘటనలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు : అబ్దుల్ అజీజ్



గత వారం రోజులుగా కోవూరు నియోజక వర్గంలో నెలకొన్న సంఘటనలపై, జరుగుతున్న పరిణామాలపై నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లు జిల్లా ఎస్పీ నీ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కోవూరులో ప్రజలను టిడిపి నాయకులను భయబ్రాంతులకు గురిచేయాలని వైసిపి నేతలు వారికి వారే సమస్యలను సృష్టించి గందరగోళ పరిస్థితులను తెస్తున్నారని అన్నారు. జిల్లా ఎస్పీని కలిసి జరిగిందంతా తెలియ జేశామ ని. టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేస్తే లా అండ్ ఆర్డర్ బాగుపడదని ఉక్కు పాదం మోపగల దమ్ము ధైర్యం ఉంటేనే లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అవుతుందని ఎస్పీకి సూచించారు. వైసిపి నేతలను ఊరి పైకి వదిలేస్తాము టిడిపి నేతలను అడ్డుకుంటా మంటే ఒక్కరోజు మాత్రమే అడ్డుకోగలరని. గత రాత్రి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తమ్ముడు ఇంటి పై వైసీపీ నేతలు దాడి చేశారని. మీడియాలో సవాళ్లు ప్రతి సవాళ్లు ఉంటాయి కానీ ఇలాంటి సంప్రదాయం గతంలో ఎప్పుడూ లేదని. వీటిని చూస్తూ ఊరుకోబోమని ఆయన అన్నారు. జరుగుతున్న సంఘటనలు జిల్లా ఎస్పీ అదుపు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నేడు ప్రసన్నకుమార్ రెడ్డి మీడియా సమావేశం చూసానని, మహానేత నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వారసుడిగా ఉంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసిపి నాయకులను సమర్ధించడం సిగ్గు చేటని అన్నారు. జరుగుతున్న సంఘటనలు జిల్లా ఎస్పీ అదుపు చేయలేకపోతే చలో కోవూరు తలపెడతామని ఎవరు ఎవరిని తిరగనివ్వరో అక్కడ తేల్చుకుంటామని. మేము చట్టానికి లోబడి ఉండే వారం కాబట్టి సహనంగా ఉంటున్నామని ఆయన తెలిపారు.





కనిగిరిలో జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్న టెలిగ్రామ్ బాట్ ట్రైనర్ వెంకన్న ఆర్టిఎస్ ట్రైనర్ అరుణ రెడ్డి, మన టిడిపి ట్రైనర్లు నక్కా శ్రీనివాస్, ఎస్వి రామయ్య, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లతో ఇంటిగ్రేడ్ డిజిటల్ శిక్షణా కార్యక్రమం

### కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు





కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కావలి పట్టణ, బోగోలు, అల్లూరు మండలాల క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లతో ఐటీడీపీ వారిచే ఇంటిగ్రేడ్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు నెల్లూరు పార్లమెంట్ ఆర్టీఎస్ ట్రైనర్ గొట్టిపాటి మనోరమ, పార్లమెంట్ ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్ రసూల్, కావలి నియోజకవర్గ ఆర్టీఎస్ ట్రైనర్ తుమ్మల హరీష్, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ కార్తీక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బోగోలు మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అల్లూరు మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మరియు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు హాజరయ్యారు ఆర్టీఎస్, మన ఐటిడిపి యాప్ ల నిర్వహణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఇంచార్జ్ సుబ్బానాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేలా యాప్ లను వినియోగించుకోవాలన్నారు. అలాగే హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు.మరింత ఉత్సాహంతో పనిచేస్తూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాదీ మంజిల్ ప్రైవేటీకరణ వివాదంపై సమావేశం



నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న కోటమిట్ట షాదీ మంజిల్ ప్రైవేటీకరణ వివాదంపై టిడిపి జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ జిల్లా అధికార ప్రతినిధి సాబిర్ ఖాన్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మైనుద్దీన్ మాట్లాడు తూ కోటమిట్టలో ఉన్న షాదీ మంజల్ విషయమై టిడిపి నాయకులు వైఎస్సార్సీపి నెల్లూరు నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పై మరియు డిప్యూటీ మేయర్ ఖలీల్ పేద ముస్లింలకు అందుబాటులో షాది మంజిల్ లేకుండా చేశారని మండిపడ్డారు.ముస్లిం మైనార్టీ వర్గాలపై తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కోటమిట్ట ప్రాంతంలో అంత పెద్ద షాదీ మంజిల్ నిర్మాణం జరిగింది ఇదే కాదు ముస్లిం మైనార్టీ వర్గాలకు రాష్ట్రవ్యాప్తం గా సంక్షేమంగానే అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించినవే అని అన్నారు. నెల్లూరు నగర శాసన సభ్యులు అనిల్ కుమార్ కు ఫోటోమిట్టలో ఉన్న షాదీ మంజిల్ వివాదం తెలియకుండానే ఈ టెండర్ ప్రక్రియ జరిగినదా అలాగే 42, 43 డివిజన్లో ఉన్నటు వంటి కార్పొరేటర్లు కు స్థానికంగా ఉండే ముస్లిం మైనార్టీ వర్గాలకు ఈ కోటమిట్ట షాదీ మంజిల్ అందుబాటులో లేకుండా చేయడం దారుణన్నారు.

## కోడూరు కుమార్‌ను పరామర్శించిన మాలేపాటి



కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడు పాలెం గ్రామ వాస్తవ్యులు కోడూరు కుమార్ నివాసంలో పిడుగుపాటు కారణంగా ఇంటిలోని టీవీ, ఫ్రిడ్జ్, మిగిలిన గృహప్రకరణ వస్తువులు అన్ని కాలిపోయి తీవ్రంగా నష్టపోయారు. వీరి కుటుంబాన్ని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి అందరిని పరామర్శించారు. అక్కడి నుండే ఎంఆర్ఓ, ఎంపీడీవో అధికారులతో ఫోన్లో మాట్లాడి వీరికి తగిన న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వీరితోపాటు కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు సోమయ్యగారి రమణ, మస్తాన్, వాయిల కనకయ్య, వనామి తిరుపతి, మోర్ల సురేష్ గౌడ్, తిరుపతి వెంకయ్య, రామారావు, ఆదయ్య, మామిళ్ళ బాబు, సుబ్బరాయుడు, పార్వతయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## బూత్ కన్వీనర్‌కు కోటంరెడ్డి పరామర్శ

### అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా



ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న 15 వ డివిజన్ బూత్ కన్వీనర్ షేక్. నవీద్ రెహమాన్ ను మసీదు సెంటర్ లోని వారి నివాసంలో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్నీ విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. కార్యకర్తల కోసం తన ఇంటి తలుపులు 24బ7 తెరిచే ఉంటాయని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రాన్ని ఎవరు అభివృద్ధి చేసారో ప్రజలకు తెలుసు. ప్రభుత్వము నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేని అసమర్ధుడు జగన్. అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టి ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడు.

– కాలువ శ్రీనివాసులు, పార్లమెంటు అధ్యక్షులు

## అబద్ధపు హామీలిచ్చి మాటతప్పిన సీఎం

### మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



మాది రైతు ప్రభుత్వం.అనంతపురంమనవడు అంటు పాదయాత్ర లో అబద్ధపు హామీలిచ్చి మాట తప్పిన సీఎం అని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు. గుంతకల్లు మండలం లోని బుగ్గ సంఘాల గ్రామం నందు హంద్రీనీవా కాలువ పనులు. స్థితిగతులను పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులతో కలిసి గుంతకల్లు నియోజక వర్గం ఇంచార్జ్.మాజీ శాసన సభ్యులు జితేంద్ర గౌడ్ పరిశీలించడం జరిగింది. ఆయన మాట్లాడుతు రైతులు అన్ని విధాలా బాగుండా లని ఉద్దేశంతో చంద్రబాబు హంద్రీ నీవా కాలువను వెడల్పు చేసి రాయల సీమ రైతుల కు నీరు వలన ఉద్దేశంతో ఆనాడు టెండర్లు పిలిచి అనుమతులిచ్చిన ఈ జగన్ అధికారం లోకి వచ్చి 4 సంవత్సరాలైనా ఆ పనులు ప్రారంభించలేదు. మాది రైతు ప్రభుత్వం నేను అనంతపురం మనవడు అంటూ పాదయాత్ర లో అబద్ధపు హామీలు ఇచ్చి మాట తప్పన సీఎం, ఈనాడు రైతుకి సబ్సిడీ, గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న,నీటిని నిల్వ చేసి పంట పొలాలకి ఏ సమయంలో సరఫరా చేయాలని ఆలోచన పరిజ్ఞానం లేదని. హంద్రీనావా కాలువ వెడల్పు లేక నీటిపారుదల ప్రవాహం తట్టుకోలేకపోతున్న పనులు ప్రారంభించలేకపోయారని మండి పడ్డారు. మా జిల్లాలో మిగిలిపోయిన పనులు ఏ ప్రాజెక్టు పూర్తి చేయకుండా. ముఖ్యంగా నా గుంతకల్లు నియోజకవర్గంలో పరిధిలోని చెరువుల కు ఆనాడు చంద్రబాబు రాగులు పాడు వద్ద 42 కోట్లతో 12 చెరువులకు కాలువలు ద్వారా నీటిని అందివ్వాలని అనుమతులు ఇచ్చిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభించకుండా రైతులను మోసం చేసిందని మండిపడ్డారు .

## క్లస్టర్, యూనిట్, బూత్‌ఇంచార్జులు గెలుపే లక్ష్యంగా పని చేయాలి: ధర్మవరం





డోన్ పట్టణంలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన డోన్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ ,డోన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ కాటమయ్య, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు మరియు బూత్ ఇంచార్జులకు ఈ కార్యక్రమంలో ఇచ్చిన శిక్షణ ప్రకారం వారి పరిధిలో గల బూత్ లను ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా మనం చేసే కార్యక్రమాలను మై టిడిపి బాట్ నందు అప్ డేట్ చేయాలని అన్నారు. అంతేకాకుండా తెలుగుదేశంపార్టీలో కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని. కాబట్టి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని అన్నారు.

## వైఎస్ సునీత రాజకీయ ప్రవేశమంటూ వెలసిన పోస్టర్లు : ప్రవీణ్‌రెడ్డి



వైఎస్ సునీత రాజకీయ ప్రవేశమంటూ ప్రొద్దుటూరులో వెలసిన పోస్టర్లు పై టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్ రెడ్డీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు వైసీపీ నాయకులు ప్రొద్దుటూరును ఎంచుకున్నారని ప్రవీణ్ రెడ్డి దుయ్యబట్టారు. వివేక హత్య కేసును డైవర్ట్ చేసేందుకే వైఎస్ సునీత రాజకీయ ప్రవేశమంటూ పోస్టర్లు అంటించారన్నారు. వైఎస్ సునీత పోస్టర్లు ఎవరు అంటించారో గుర్తించి చర్యలు తీసుకోవాలని. ఆ పోస్టర్లో టిడిపి నేతల ఫొటోస్ వేశారు. మాకు ఆ పోస్టర్ కు ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు.



మైదుకూరు టీడీపీ ఇంచార్జి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ సూచనా మేరకు మైదుకూరు క్లస్టర్ ఇంచార్జి, రాష్ట్ర నాయకులు మాచుపల్లి రామ చంద్ర నాయుడు ఆధ్వర్యం లో మైదుకూరు పార్టీ ఆఫీస్ లో మైదుకూరు మండల యూనిట్ ఇంచార్జిలు మరియు బూత్ ఇంచార్జిలతో ఇదేమి కర్మ మరియు హౌస్ మాపింగ్ గురించి చర్చించడం జరిగింది.



కొండాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల, టౌన్ నాయకులుతో సమావేశం అయిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి.

## అపర భగీరధుడు నారా చంద్రబాబునాయుడు : బికె పార్థసారధి



2014వ సంవత్సరములో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే మానాయకుడు నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడి గొల్లపల్లి రిజర్వాయర్ లోనే ఉంటూ 18 నెలలలో 100% పనులను పూర్తి చేసి. కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి, అపర భగీరథుడు నారా చంద్రబాబు నాయుడని పెనుకొండ నియోజవర్గ ఇంచార్జి బికె.పార్థసారథి అన్నారు. పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి పెనుకొండలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాములో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేస్తూ పెనుకొండ నియోజకవర్గములో ఎవరు అభివృద్ధి చేసారో ప్రజలకు తెలుసు. ప్రభుత్వము నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేని అసమర్ధుడవు. మేము చేసిన అభివృద్ధికి తార్కాణం ఒకటి పెనుకొండలో దక్షిణ కొరియాకు చెందినటు వంటి 13000 వేల కోట్ల రూపాయలతో "కియా కార్ల" పరిశ్రమను తెచ్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని గుర్తు చేసారు. గతములో మీరు ప్రతిపక్షములో ఉన్నప్పుడు మీ నాయకుడు అనంతపురము పర్యటన ముగించుకొని బెంగళూరుకు వెళ్తూ మార్గమధ్యంలో కియా పరిశ్రమ భూముల దగ్గర ఆపి ఆ రోజు కియా పరిశ్రమ రాదు. టిడిపి వాళ్ళు మిమ్మలి మోసం చేసి భూములు తీసుకొన్నారని తెలిపారు. అనంతరం మీ నాయకుడు మాట్లాడుతూ మన ప్రభుత్వం రాగానే భూములు అన్ని రైతులకు తిరిగి ఇచ్చేస్తామని చెప్పిన మాటలు నీకు గుర్తులేదా శంకరనారాయణ అని ప్రశ్నించారు. కియా పరిశ్రమ మా నాయకుడు చంద్రబాబు నాయుడు తెచ్చిన తరువాత సిగ్గులేకుండా మీ నాయకుడు రాజశేఖర్ రెడ్డి తెచ్చారు అనడము సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా గతములో గొల్లపల్లి రిజర్వాయర్కు రాజశేఖర్ రెడ్డి వెచ్చించిన 9 కోట్లు అప్పటి కాంట్రాక్టర్లు క్రీం మొత్తం నాకేసి. మిగతా పనులను ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా వదిలివేసారని ఆయన ప్రశ్నించారు.



డోన్ నియోజకవర్గం ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎస్ ట్రైనర్ సుహెల్ రానా పాల్గొని ఆర్‌టిఎస్ ఉపయోగాలు మరియు విధానాల గురించి వివరించడం జరిగింది.



శింగనమల నియోజకవర్గ యొక్క ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నందు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విఎస్ ముక్తియార్ శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, కేశవ రెడ్డి మరియు కార్యాకర్తలు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్నది నా లక్ష్యం. మీ అందరి ఆశీస్సులతో ఈ సారి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## వైసీపీ నేతలు చౌకబారు ప్రకటనలు మానుకోవాలి



వైసీపీ నేతలు చౌకబారు ప్రకటనలు మానుకోవాలని ముస్లిం మైనారిటీ నేతలు అన్నారు. రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొందరు మైనార్టీ నేతలు వివాదం చేస్తూ బత్యాల ఆరోపణలు చేశారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఆయన ప్రతికా ప్రకటనను పూర్తిగా చదవకుండా ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం మీ అజ్ఞానం అన్నారు. ముస్లింల అభివృద్ధి బాగా జరిగిందంటున్న మీకు రాజంపేట తెలుగుదేశం పార్టీ మైనార్టీలు తరవున కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాలు విసిరారు.

## పాదయాత్రలో తెలుగు తమ్ముళ్ల కోలాహలం



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మంగళవారం కోసిగిలో తెలుగు తమ్ముళ్ల కోలాహలంతో అంబరాన్ని అంటింది. నారా లోకేష్‌కు కోసిగి కార్యకర్తలు మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కోసిగిలో సాయంత్రం బహిరంగ సభ నిర్వహించారు.

## దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టులు పునరుద్ధరించాలి



దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టులు పునరుద్ధరించాలనికాకినాడ జిల్లా టీడీపీ దివ్యాంగుల కమిటీ జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర డిమాండ్ చేశారు. మంగళవారం కాకినాడ విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు వారికి మద్దతుగా పలికారు.

## వైసీపీ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు అవార్డుల డ్రామా: టీడీపీ



వైసీపీ పార్టీ తమ చేతకాని తనాన్ని కప్పిపచ్చుకునేందుకు అవార్డుల డ్రామాలు ఆడుతోందని రాప్తాడు నియోజకవర్గం టీడీపీ అనంతపురం రూరల్ కన్వీనర్ జింక సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తాజాగా గ్రామపంచాయతీలకు అవార్డులు అంటూ కొత్త విషయాన్ని తెరపైకి తెచ్చారని. కేంద్రం పంచాయతీలకు ఇచ్చే నిధులను దారిమళ్లించారన్నారు. ఆంధ్రకు పంచాయితీ అవార్డులు రాలేదని. వైసీపీ ప్రభుత్వం తామే అవార్డుల ఇస్తామంటూ అంటూ కొత్త డ్రామాకు తెరలేపారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కొన్ని గ్రామాలకు ఆదర్శ పంచాయతీలుగా అవార్డు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని. అయితే ఈసారి ఏపీలో ఒక పంచాయతీకి కూడా అవార్డు రాలేదని విచారం వ్యక్తం చేశారు.
రాప్తాడు నియోజకవర్గ పరిధిలో కట్టకిందపల్లి. మీడాపురం పంచాయతీలకు అవార్డులు ఇవ్వడం మీద వారు స్పందించారు. అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామం పంచాయతీని స్వయం సమృద్ధి. మౌలిక సదుపాయాలు అభివృద్ధి విభాగంలో ఎంపిక చేసినట్లు చెప్పడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఒక సీసీ రోడ్డు వేసి. ఒక డ్రైనేజ్ కాలువ నిర్మించి పంచాయతీకి ఏదో చేసినట్టు చెప్పడం స్థానికులనే ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు.
సౌకర్యాలు ఈ గ్రామంలో కల్పించారని మా గ్రామం ఎంపిక అయిందని కట్టకిందపల్లి గ్రామ వైసిపి నాయకులు చర్చించుకోవడం ఇక్కడ గమనార్హం. ముందు మీరు పంచాయతీలకు కేటాయించిన నిధులను సక్రమంగా ఇస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అలా కాకుండా మీరు వాటిని పక్కదారి పట్టిస్తూ అవార్డుల పేరుతో డ్రామాలు చేయడం సరికాదన్నారు.
ఇప్పటికైనా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు. క్లస్టర్ ఇంచార్జ్ రాగె మురళి. రాప్తాడు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నారాయణస్వామి. పూజారప్ప తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో తెలుగుదేశం పార్టీ నాయకుల నిరసన



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దిష్టిబొమ్మలను సోమవారం వైసిపి నాయకులు దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ పలమనేరు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలియజేశారు. పార్టీ కార్యాలయము నుంచి అంబేద్కర్ సర్కిల్ కు శాంతియుతంగా ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేసేందుకు నాయకులు పూనుకున్నారు. అయితే అధికార పార్టీ నేతల దిష్టి బొమ్మలు తగలబెడుతారన్న విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసేందుకు అనుమతి లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. శాంతియుతంగా ర్యాలీ చేసేందుకు అనుమతించాలని నాయకులు కోరినా పోలీసులు నిరాకరించడంతో నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద పోలీసు వలయాన్ని ఛేదించుకొని అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకున్నారు.
అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు గ్యాస్ నాగరాజు, పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు. గంగవరం మండల ఎస్సీ సెల్ నాయకులు రవి. రెడ్డెప్ప తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్బీసి కుట్టి. సుబ్రమణ్యం గౌడ్. ఖాజాపీర్. మదన్. చిన్ని. నారాయణ. గిరిధర్ గోపాల్. లోకేష్. రాజేష్. శ్రీనివాసులు. మండల నాయకులు నాగరాజు రెడ్డి. గణేష్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు టీడీపీ శ్రేణులు ధర్నా



కుప్పం పోలీస్ స్టేషన్ ముందు టీడీపీ శ్రేణులు మంగళవారం ధర్నా చేపట్టారు. నారా లోకేష్ దళితులను కించపరిచే విధంగా మాట్లాడలేదని. లోకేష్ మాటలు వక్రీకరించరాని టీడీపీ నేత రాజుకుమార్ అన్నారు. కుప్పంలో చంద్రబాబు. లోకేష్ దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు.

## అందని ద్రాక్షల ఉపాధి హామీ

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలు నానాటికి తీసి కట్టుగా తయారవుతోంది. ఈ పథకం ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాల్సిన వైసిపి సర్కారు జాబ్ కార్డులను తొలగించి వారి కడుపు కొడుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఏపీలో 29.6 జాబ్ కార్డులు రద్దు చేసి దేశంలోనే రికార్డు సృష్టించిందంటే ఆశ్చర్యం కలుగుతోంది. వైసీపీ సర్కార్ అధికారం చేపట్టాక ఉపాధి హామీ పనుల్లో మెరుగైన ఫలితాలను సాధించే మాట అటు ఉంచితే రెక్కాడితే డొక్కాడని బడుగులకు ఈ పథకం అందని ద్రాక్షలా మారిందన్న ఆరోపణలు వెలుగుతున్నాయి. కూలీలకు పనులు కల్పించే క్రమంలో కేవలం 2.1లక్షలా జాబ్ కార్డులు మాత్రమే ఇచ్చారని విబ్టెక్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో తాజాగా వెల్లడింది. ఈ పథకం ప్రారంభమైన తర్వాత 2014-15 సంవత్సరాలలో 2.6 జాబ్ కార్డులు తొలగించగా 2022-23 ఉన్న మొత్తం 68.60 లక్షల జాబ్ కార్డులతో 40% వరకు రద్దు చేశారని ఆ సంస్థ నివేదించింది. దీనితో ఈ ఏడాది పథకం ద్వారా 77.9 లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారు. మొత్తంగా రాష్ట్రంలో 1.22 కోట్ల మంది ఉపాధి కూలీలకు గాను 59.6% మాత్రమే పనులు కల్పించే అవకాశం ఉంది. ఉపాధి కార్డులు రద్దు అయిన కుటుంబాలు చాలా ఇక్కట్ల పాలవుతున్నారు. జాతీయ స్థాయిలో జాబ్ కార్డులో 7.9% తగ్గగా మన రాష్ట్రంలో మాత్రం ఆ సంఖ్య 40 శాతం వరకు ఉంది. జిల్లాల వారీగా చూస్తే గుంటూరు జిల్లాలో అత్యధికంగా 72.6% జాబ్ కార్డులు, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 14.3% జాబ్ కార్డులు రద్దు అయ్యాయి. కుటుంబానికి వంద పని దినాలు కల్పించాల్సిన జిల్లాల్లో పశ్చిమ గోదావరి. ఎన్టీఆర్ కృష్ణా జిల్లాలు వెనుకబడి ఉండటం విశేషం. తిరుపతి జిల్లా 16.9 శాతం పనులు కల్పించి ముందు వరుసలో ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ఉపాధి పనుల కల్పన వంద రోజులు పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య బావుందని నివేదిక వెల్లడించింది. గతంతో పోలిస్తే 2022-23 ఏడాదిలో ఉపాధి పని దినాలు తగ్గాయి. పండుగ 2020-21లో 47.72లక్షలు కుటుంబాలకు 25.93కోట్ల పని దినాలు కల్పించగా,2020-21లో 46.81 లక్షల కుటుంబాలకు 24.17 కోట్ల పని దినాలు కల్పించారు. గత ఏడాది 45.84 లక్షల కుటుంబాలకు. 23.96 పని దినాలు మాత్రమే దక్కాయి. 2020 -21లో 8.6 లక్షల కుటుంబాలకు 2021-22లో 4.69 లక్షల పని దినాలు కల్పించగా గత ఏడాది కేవలం 2.59 లక్షల కుటుంబాలకు మాత్రమే ఈ పథకం అమలు పరిమితమైంది గత ఏడాది ఉపాధి హామీ పనులు చేసిన వారిలో మహిళలు 60.5% ఉండగా పురుషులు 39.4% మాత్రమే ఉన్నారు. 2020 నెలలు పని దినాలు 2021-22లో 5.8 కోట్ల పని దినాలు కల్పిస్తే గత ఏడాది మాత్రం 5.56 కోట్ల పని దినాలు మాత్రమే దక్కాయి. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు మంట మండిస్తుంటే ఇలా బడుగు జీవులకు బువ్వ లేకుండా చేస్తే సర్కార్‌కు మానవత్వం ఉన్నటు కనిపించదు. అన్నింటిలో మేమే ఫస్ట్ అని ఘనంగా చెప్పుకునే వైసీపీ సర్కార్ మాటలన్నీ అబద్ధాలు అన్నది అందరికీ తెలిసిన విషయమే. గ్రామాల్లో ఉన్న ప్రజానీకానికి ఉపాధి పనులు లేకపోతే పూట కూడా గడవని పరిస్థితి ఏర్పడుతోంది. మాటల్లో కపట ప్రేమ చూపి విధానాలకు వైసీపీ స్వస్తి చెప్పి ఈ బడుగుల ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్లేలా చేయాల్సిన బాధ్యత వైసిపి సర్కార్‌పై ఉందన్న విషయం మర్చిపోకూడదు.

## చంద్రబాబు ది సంక్షేమ పాలన,జగన్ ది సంక్షోభ పాలన!

జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అంటూ ఆవిష్కరించిన సుందర స్వప్నం ఆవిరైంది. ఎనలేని మేళ్లు చేస్తాయి అంటూ తెరకెక్కించిన నవరత్నాలు నవ మోసాలుగా మిగిలిపోయాయి.జగన్ చెబుతున్నట్లు చరిత్ర ఎరుగని సంక్షేమం కాదు.చరిత్ర ఎరుగని మోసం అని చెప్పాలి. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వంచనాత్మక మైనవే. గత ప్రభుత్వాలు అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలను రద్దు చేసి తన పేరు. తన తండ్రి పేరు మీద కొత్త పథకాలను అమలుచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఇన్నాళ్లు ప్రజలకు ఈ విషయం అర్థం కాక జగన్ మాయలో పడ్డారు. జగన్ సంక్షేమ పథకాల లోగుట్టు ప్రజలకు ఇప్పుడు అర్థమయింది. సంక్షేమం పేరిట జగన్ రెడ్డి చేస్తున్న మోసం ఏమిటో ఒకసారి పరిశీలిస్తే ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీ వర్గాల వారికి స్వయం ఉపాధి కింద ఆర్థికసహాయం అందించడం కోసం రాజ్యాంగ బద్ధంగా వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు అయ్యాయి .ఆ కార్పొరేషన్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించబడ తాయి. కేంద్రప్రభుత్వం నుంచి సబ్సిడీ కింద సహాయం వస్తుంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్పొరేషన్లకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల నుంచి రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కార్పొరేషన్ల కింద వున్న మొత్తం నిధులను నవరత్నాల అమలుకు బదిలీ చేసారు. ఫలితంగా ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ యువతకు రుణసహాయం నిలిచిపోయింది. చట్టబద్ధంగా ఏర్పాటైన కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అరకొరే తప్ప ఏ పథకం కడుపు నింపేదికాదు. అవసరం తీర్చేది కాదు.ప్రజలకు వెండిగిన్నే చూపించి అధికారం లోకి వచ్చాక ప్రజల ముందు వెలితి గిన్నెపెట్టారు. ప్రభుత్వం అన్నిసంక్షేమ పథకాల అమలు చెయ్యడంలో చతికిల పడింది. సంకల్పం కొరవడి సంక్షేమం సంక్షోభంలో పడింది. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల వెనుక వున్న వ్యూహం అంతా జనాకర్షక మంత్రమే తప్ప పేదల అభ్యున్నతికి దోహద పడేవి కాదు బడుగు బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం చేసేది గోరంత.చెప్పేది కొండంత. పథకాలు మస్తు.పేదలు పస్తు.పాత పథకాలకు కొత్త రంగులు అద్ది మభ్యపెడుతున్నారు. ఉదాహరణకి అమ్మఒడి పథకంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నది. కానీ అమ్మఒడి అమలు తీరు చూస్తే ఆ పథకంపై జగన్ సర్కారుది అంతా ఆర్భాటమేనని అర్థం అవుతుంది . అమ్మఒడితో బడి ప్రవేశాలు నిజంగానే పెరిగితే ఏటా ఈ పథకం లబ్ధిదారుల సంఖ్య పెరగాల్సింది పోయి ఎందుకు తగ్గిపోతోంది? ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు సంఖ్య పెరిగితే పథకం అందుకొనే వారి సంఖ్య కూడా పెరగాలి. అమ్మఒడికి ఆంక్షలు విధించి అంటకత్తెర వేశారు.అమ్మఒడి ద్వారా ఇవ్వాల్సింది 82 లక్షల మందికి. ఇస్తున్నది 43 లక్షల మందికి. ఇస్తానన్నది రూ.15వేలు ఇస్తున్నది రూ.13వేలు ఆంక్షలు విద్యార్థుల హాజరు75 శాతం ఉండాలి.300 యూనిట్లు కన్నా తక్కువ విద్యుత్తు వాడాలి.కొత్తరేషన్ కార్డు ఉండాలి. రేషన్ కార్డు బ్యాంక్ అకౌంట్ తో లింక్ ఉండాలి. ఆధార్ కార్డు లో కొత్త జిల్లా పేరు ఉండాలి. ఇలా అడ్డమైన ఆంక్షలు విధించి అమ్మఒడి పథకానికి అంటకత్తెర వేశారు. గతంలో ఇచ్చిన లబ్ధిదారులకు భారీగా కోతపెట్టినట్లే. సుమారు 6.78 లక్షల మంది పాత వాళ్లకు ఎగ్గొట్టి కొత్తవాళ్లకు మంజూరు చేశారు. అమ్మఒడి పథకంలో ఎక్కువ మంది లబ్ధిదారులకు సాయం చేస్తున్నట్లు చూపించుకునేందుకు ప్రభుత్వం ఈ పన్నాగం పన్నింది.మరి మొదటి ఏడాదిలో అమ్మఒడి పొందిన లబ్ధిదారులు తర్వాత ఏడాది అనర్హులు ఎలా అవుతారు . ఏటా 43 లక్షలకు మాత్రమే అమ్మఒడి మంజూరు చేసిన ప్రభుత్వం 82 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని ప్రకటించడం మోసం.అమ్మవడి కింద ఇవ్వాల్సిన డబ్బులు ఒక ఏడాది నిలిపివేసి రూ.6 వేలకోట్లు మిగుల్చు కొన్నారు.75% హాజరు లేదని 50 వేలమందికి అమ్మవడి ఎగ్గొట్టారు. 2019 ఎన్నికల ముందు ముస్లింలను చంద్రబాబు మోసం చేశారంటూ జగన్ చేసిన విమర్శలకు లెక్కలేదు.వారికి సంక్షేమ. అభివృద్ధి పథకాలకు దూరం చేశారని చంద్రబాబుపై ఆరోపణలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిమ్‌ల జీవితాల్లో వెలుగులు నింపుతానని, తన తండ్రి ముస్లింలకు కల్పించిన పథకాలను గుర్తుచేసి ముస్లిం ఓట్లను దండుకొన్నారు. కానీ, అధికారం లోకి వచ్చిన తర్వాత అన్నింటినీ నవరత్నాల్లో చూసుకోవాలంటూ మైనారిటీలకు చెందాల్సిన పలు పథకాలకు మంగళం పాడారు.ముస్లిం యువతులకు గతప్రభుత్వం ఇచ్చిన రూ 50 వేల సాయాన్ని లక్షకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇవ్వకుండా మోసం చేశారు. నిధుల్లేక దుల్హన్ పథకం నిలిపివేశామని హైకోర్టుకు వైసీపీ ప్రభుత్వం చెప్పడాన్ని చూస్తే ముస్లింలను జగన్ ఏ విధంగా మోసంచేశారో అర్థం అవుతుంది. తన మేనిపెస్టో బైబిల్. ఖురాన్. భగవద్గీత అని చెప్పుకొని జనాన్ని బులిపించి అధికారంలోకి వచ్చిన జగన్. తాను చెప్పిన ఎన్నికల మేనిఫెస్టోకే దిక్కులేకుండా పోయింది. ముస్లిం వర్గాలకు చంద్రబాబు ప్రభుత్వం అందించిన దుల్హన్ పథకం ఎంతో ప్రయోజనం కలిగించింది. పెళ్లి ఖర్చు మొత్తంగా కుటుంబంపైనే పడకుండా తీసుకువచ్చిన పథకమిది. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లకు రూ.50 వేల ఆర్థిక సాయం అందేది. చంద్రన్న పెళ్లికానుక పేరుతో అన్ని సామాజివర్గాలకు సంబంధించిన పెళ్లికానుకలు. కులాంతర వివాహాల పారితోషికంతో కలిపి సమగ్ర పథకాన్ని అమల్లోకి తెచ్చింది.తర్వాత అధికారం లోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అన్ని పెళ్లికానుక పథకాలకు పంగనామాలు పెట్టింది. కులాంతర వివాహాలు చేసుకుంటున్న వర్గాలకు ఇస్తున్న పారితోషికం కూడా ఇవ్వకుండా నిలిపేసింది. పాదయాత్రలో 43 లక్షల మంది మైనారిటీలకు జగన్ ఎన్నో ఆశలు పెట్టి అధికారంలోకి రాగానే అన్నిటికి నీళ్ళు వదిలారు. ముస్లిం. క్రిస్టియన్ మైనారిటీ వర్గాల్లో ఎక్కువ మంది పేదరికంలో మగ్గుతున్నారు. ముఖ్యంగా ముస్లిమ్‌ల్లో ఎక్కువ మంది పట్టణాల్లో. మండల కేంద్రాల్లో వెల్డింగ్ , మెకానికల్ షాపులు. పాత ఇనప సామానులు. చిన్న చిన్న స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఏటా 10 వేల మంది ముస్లిం. క్రిస్టియన్ యువత ఆయా ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుచేసుకున్నారు. దుకాన్. మకాన్ పథకాల కింద గ్రామీణ. పట్టణ ప్రాంతాల్లో ఏటా వెయ్యి మంది ముస్లిం యువతకు నివాసం. దుకాణం రెండూ.నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందించి. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నవరత్నాలు ఇస్తున్నందున మళ్లీ స్వయం ఉపాధి యూనిట్లు ఎందుకని అన్నిటిని నిలిపి వేసింది. గత ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ పండగ రోజున రంజాన్ తోఫా అందించేది. పండగ రోజు ముస్లిం కుటుంబాలు పేద. ధనిక తేడాల్లేకుండా సంతోషంగా గడపాలనే తలంపుతో ప్రతి ఇంటికీ సరుకులను ఉచితంగా పంపిణీ చేసేవారు. ఏటా దాదాపు 10 లక్షల కుటుంబాలు రంజాన్‌తోఫాను అందుకునేవారు. కానీ జగన్ ప్రభుత్వం ఆ తోఫాకు తూట్లు పొడిచింది. తాము అధికారంలోకి వస్తే ఇస్లాం బ్యాంకు ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయి. సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేశాక ఆయన, ఆయన ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. శాంతి భద్రతలు ఎలా కాపాడాలో తెలియదు. - వర్ల రామయ్య, టిడిపి నేత

# ఉపాధ్యాయులపై కక్షసాధింపు తగదు: అశోక్ బాబు

రాష్ట్ర విద్యాశాఖపరిస్థితి దారుణంగా తయారైందని, ప్రవీణ్ ప్రకాశ్ వంటి అధికారులతో విద్యా రంగ ప్రమాణాలు దిగజారుతున్నాయని, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతనవిద్యా విధానం (ఎన్.ఈ.పీ) బీజేపీ పాలితరాష్ట్రాలే అమలుచేయడంలేదని, కానీ ఏపీప్రభుత్వం పనిగట్టుకొని దాన్ని హడావుడిగా ప్రారంభించడం, 8వతరగతినుంచే ఇంగ్లీష్ మీడియం, సీ.బీ.ఎస్.ఈ సిలబస్ ప్రవేశపెట్టడం ఎంతమాత్రం సరైనవిధానం కాదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు స్పష్టంచేశారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ... "ప్రవీణ్ ప్రకాశ్ ఎలాంటి అధికారో అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నప్పుడే ఆయన వివాదాస్పదుడిగా పేరుపొందారు. అలాంటివ్యక్తిని విద్యాశాఖలో నియమించడం ఆ శాఖకు కొత్తతలనొప్పులు తీసుకొచ్చింది. ప్రవీణ్ ప్రకాశ్ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయ డం, విద్యార్థులకు అందుతున్న విద్యను పరిశీలించడం మంచిదే. కానీ ఎం.ఈ.వోలు, డీ.ఈ.వోలు, టీచర్లను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగావ్యతిరేకిస్తున్నాం. ఆఖరికి బదిలీపై వెళ్లినవారిని కూడా అకారణంగా సస్పెండ్ చేశారు. 8వతరగతి నుంచి సీ.బీ.ఎస్.ఈ సిలబస్ తీసుకొచ్చారు. దానికి సంబంధించిన పాఠ్యపుస్తకాల ముద్రణ సెమిస్టర్ల వారీగా జరుగుతోంది. 8వతరగతిలో 3సెమిస్టర్లు ఉంటే, మూడుసార్లు పుస్తకాలు పంపిణీచేయాలి. అలాంటి వ్యవస్థ మనకుందా అనే ఆలోచన ప్రభుత్వంగానీ, ప్రవీణ్ ప్రకాశ్ లాంటి అధికారులు గానీ ఎందుకు చే యరు? సెమిస్టర్లవారీగా పుస్తకాలు అందిస్తే విద్యార్థులు ఎప్పుడుచదవాలి.. ఉపాధ్యాయులు వారికి ఎప్పుడో పాఠాలు బోధించాలి?

బాధ్యత లేకపోతే ఉపాధ్యాయుల్ని సస్పెండ్ చేయమా అంటూ ప్రవీణ్ ప్రకాశ్ ను సమర్థించేలా మాట్లాడుతున్న మంత్రి బొత్స సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేకపోవడంపై ఎవరిని సస్పెండ్ చేస్తారో సమాధానం చెప్పాలి.

హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లో 10వతరగతి చదివే విద్యార్థులు, 6, 7 తరగతుల



పాఠ్యాంశాల్లోని ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఆ విషయం ప్రవీణ్ ప్రకాశ్ తెలుసుకోవాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనితీరు బాగుందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు బాగోవడంలేదని, అక్కడి ఉపాధ్యాయులు కేవలం రూ.15, రూ.20వేల జీతాలకు పనిచేస్తుంటే, మీరుమాత్రం రూ.70వేలనుంచి రూ.లక్షవరకు తీసుకుంటున్నారని ప్రవీణ్ ప్రకాశ్ ఉపాధ్యాయుల్ని అనడం ఎంతమాత్రం సరైందికాదు. ఉపాధ్యాయులు ఎందుకు సిగ్గుపడాలో కూడా ప్రవీణ్ ప్రకాశ్ చెప్పాలి. విద్యార్థులకుసరైన సమయంలో పాఠ్యపుస్తకాలు అందించనందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి. ఆ ప్రభుత్వంలో భాగ స్వామిగాఉన్నందుకు ప్రవీణ్ ప్రకాశ్ సిగ్గుపడాలి. పాఠ్యపుస్తకాలు కూడామారాయి. సీ.బీ.ఎస్.ఈ సిలబస్ రావడంతో తెలుగుమీడియం, ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు విడివిడిగా వస్తున్నాయి. ఇదేమీ గమనించకుండా ఎం.ఈ.వోలు, డీ.ఈ.వోలను ఉపాధ్యాయుల్ని సస్పెం డ్ చేసి చేతులు దులుపుకోవడం అన్యాయంకాదా? ప్రవీణ్ ప్రకాశ్ ను సమర్థిస్తూ విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ, బాధ్యత లేకపోతే సస్పెండ్ చేయమా అంటున్నారు. సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనందుకు మంత్రి సిగ్గుతో రాజీనామాచేయాలి.

గతంలో జూన్ లో పాఠశాలలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఠంచన్ గా పాఠ్య పుస్త కాలు అందేవి. ఈ ప్రభుత్వం వచ్చాక ఫిబ్రవరి వచ్చినా పుస్తకాలు అందించలేక పోయింది. అదేమంటే విద్యాదీవెన కిట్లు ఇచ్చామంటున్నారు. కిట్లతో ఉపయోగం ఏమిటి? విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుండా పాఠాలు చెప్పలేదని ఉపాధ్యాయుల్ని సస్పెండ్ చేయడం దారుణం కాదా? విద్యాశాఖలో గతంలో చాలామంది ప్రధానకార్యదర్శులుగా పనిచేశారు. వారితో ఎప్పు డూ ఉపాధ్యాయులకు అభిప్రాయబేధాలు లేవు. కానీ ప్రవీణ్ ప్రకాశ్ లాంటి అధికారి వచ్చాకే ఎందుకిలా జరుగుతోందో మంత్రి బొత్స ఆలోచించాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఎక్కువచెబుతూ, వారిపై పనిభారం పెంచింది నిజంకాదా? ఎలక్షన్ విధులులేకపోయినా, జనాభాలెక్కల్లాంటి బాధ్యతను ఉపాధ్యాయులే చూడాలని ప్రభుత్వనిబంధనల్లోనే ఉంది. విద్యాదీవెన కిట్లు అందించడం ఆ వివరాలు యాప్ లలో నమోదుచేయాలని చెప్పడం ఉపాధ్యాయులకు భారం కాదా? సరిగా మొబైల్ సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో ఉపాధ్యాయులు యాప్ లలో వివరాలు ఎలానమోదుచేస్తారనే ఆలోచనలేకుండా వారిని దండిస్తారా?" అని ప్రశ్నించారు. గతంలో ఉపాధ్యాయులు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవం తం చేశారనో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమప్రభుత్వానికి మద్దతివ్వలేదనో అక్కసుతో ఉపాధ్యా యుల్ని లక్ష్యంగా చేసుకుంటే, దానిపర్యవసానాలు చాలాదారుణంగా ఉంటాయి. పార్వతీపు రంలో ఉద్యోగసంఘాలు చేసిన ఉద్యమం ప్రభుత్వం దృష్టిలోపడింది. కానీ అక్కడ ప్రవీణ్ ప్రకాశ్ చేసింది తప్పని తేలింది. ప్రవీణ్ ప్రకాశ్ ను తక్షణమే విద్యాశాఖ కార్యదర్శి పోస్ట్ నుంచి తప్పించాలి. ప్రజాసంబంధాలతో సంబంధంలేని విభాగానికి అతన్ని పంపించాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యాశాఖను ప్రక్షాళనచేసి, నూతనవిద్యావిధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్నే కొనసాగించాలని ఉపాధ్యాయుల తరుపున తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తోంది. తనకు ఏమీలేదు, ఎవరూలేరు ప్రజలే అండగా ఉండాలని అమాయకంగా మాట్లాడుతున్న ముఖ్య మంత్రి తక్షణమే బైజూస్ విద్యావిధానంపై సిట్టింగ్ హైకోర్ట్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధ్యాయులపైకక్షసాధింపు ధోరణిని పాలకులు విడనాడాలి." అని అశోక్ బాబు డిమాండ్ చేశారు.

## చీర, స్వీట్‌కు మోసపోకండి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం, కుప్పం బాదూరు పంచాయతీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడ్డికాల్వ గ్రామంలో గ్రామస్తులతో కాసేపు చర్చించారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు బెడద ఎక్కువైందని, గ్రామస్తులు తీవ్ర అనారోగ్యంతో బాధలు పడుతున్నట్లు ఆమె దృష్టి తీసుకువచ్చారు. అలాగే వీధి దీపాలు వెలగడం లేదని చెప్పారు.

పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు చీర, స్వీట్ కు మోసపోకండి. ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకండి. మోసపోయేంత కాలం ఈ వైసీపీ నాయకులు మోసం చేస్తూనే వుంటారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ 10 ఏళ్ల కాలంలో అభివృద్ధి కరువైందన్నారు. భయపడకండి. భయపెట్టండని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పక్కా గృహాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## వివేకా హత్యపై డ్రామాలు మానుకోవాలి: ఆర్.శ్రీనివాస రెడ్డి

వివేకానంద రెడ్డి హత్య జరిగి 4 సంవత్సరాలు అవుతున్న కూడా ఇంకా తెలుగుదేశం పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ప్రొద్దుటూరులో వెలిసిన పోస్టర్లకు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సందబంధం లేదని అన్నారు. వైసీపీ నాయకుల ఫ్రెస్టేషన్‌లో ఏమి చూస్తున్నారో



వారికి తెలియడం లేదన్నారు. నిన్న మొన్న వస్తున్న వార్తలు అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేస్తున్నారని భయంతో వైసీపీ డైవర్ట్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసు చివరి దశ లో ఉన్నది. వైసీపీ నాయకులు పొలిటికల్ డ్రామాలు మానుకోవాల్సిందిగా వైసీపీ నాయకులకు హితవు చెప్పునా అని ఆయన అన్నారు.

## కోవూరు ఎమ్మెల్యే కనుసనల్లో గ్రావెల్ తవ్వకాలు

కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మద్దతుతో ఎల్లయ్యపాలెంలో గ్రావెల్ ను ఇష్టారాజ్యంగా తోలుతున్నారని కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్



పోలంరెడ్డి దినేష్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులకు ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రంగా స్పందించాలని కోరారు.

## అభివృద్ధి కావాలంటే బేబీ నాయనకు ఓటు వేయండి

గత టీడీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో మంత్రిగా ఉన్న సమయం లో ఆర్ వి ఎస్ కె రంగా రావు (సుజయనాయన) చొరవతో, బాడంగి మండలం కి సంబందించిన గొల్లాది గ్రామంలో గల 2 మండలాలకి అనుసంధానమైన ఏరు పై బ్రిడ్జ్ ను ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేయడం జరిగింది. తదుపరి ఈ వై. సి. పి. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బ్రిడ్జ్ సంగతి అస్సలు పట్టించుకోవడం మానేసి, ఏ విధమైన పనులు కూడా చేపట్టలేక పోవడమే కాకుండా, టి. డి. పి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెనక్కి మళ్లింపు చేయడం జరిగింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రోజుకు 12 గంటలా?, లేక 8 గంటలు పనిచేయాలా అనే విషయాన్ని కార్మికుడు నిర్ణయించుకోవాలి. అధిక సమయం పని చేసి, అధిక సమయం విశ్రాంతినివ్వడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. పని గంటలు మాత్రమే పెంచారు. కార్మికుడిపై భారాన్ని మోపలేదు. - తమిళసై, తెలంగాణ గవర్నర్



# ఢిల్లీ ప్రభుత్వానికి 'సుప్రీం' నోటీసులు

### మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసు: 28న సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ-బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపుల ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ ఏడుగురు మహిళా రెజ్లర్లు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం ఢిల్లీ ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది. లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చినప్పటికీ ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ చేసిన వాదనలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహాతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. 'నోటీస్ జారీ చేయండి. శుక్రవారం దానిని (విచారణ కోసం) జాబితా చేయండి.' అని బెంచ్ పేర్కొంది. వారి గుర్తింపులను అణిచివేసేందుకు చేస్తున్న ప్రయత్నాల నుంచి తప్పించాలని ఆదేశించింది. డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, మహిళా అథ్లెట్లను సింగ్ లైంగికంగా వేధించారనే ఆరోపణలపై సరైన విచారణ కోసం ఒత్తిడి చేస్తూనే ఉంటామని టాప్ రెజ్లర్లు చెప్పారు. సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక



ప్యానెల్ కనుగొన్న విషయాలను బహిరంగపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పలువురు జాతీయ అవార్డు గెలుచుకున్న రెజ్లర్లు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేస్తున్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని సోమవారం తెల్లవారుజామున నిరసన తెలిపిన రెజ్లర్లు హెచ్చరించారు. మే 7న డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికలను క్రీడా మంత్రిత్వ శాఖ నిలిపివేసి, ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయాలని ఐఓఏని కోరినప్పుడు ఇది జరిగింది.

ఏర్పాటైన 45 రోజుల్లోగా ఎన్నికలను నిర్వహించే అడ్ హాక్ ప్యానెల్, క్రీడా సంస్థకు తాజా కార్యవర్గాన్ని నియమించే వరకు సమాఖ్య రోజువారీ వ్యవహారాలను కూడా నిర్వహిస్తుంది. టోక్యో ఒలింపిక్ కాంస్య పతక విజేత బజరంగ్ పునియా, ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత వినేష్ ఫోగట్ సహా స్టార్ రెజ్లర్లు ఆదివారం జంతర్ మంతర్ వద్ద తమ సిట్‌ను తిరిగి ప్రారంభించి, ఆరోపణలపై దర్యాప్తు చేసిన పర్యవేక్షణ ప్యానెల్ కనుగొన్న విషయాలను బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేసిన తర్వాత మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తాత్కాలిక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిత్వ శాఖ ఐఓఏని ఆదేశించింది. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలపై పర్యవేక్షణ ప్యానెల్ మెరిట్‌ని గుర్తించిందో లేదో వెల్లడించలేదు. అయితే పర్యవేక్షణ ప్యానెల్ ఫలితాల ప్రకారం, అటువంటి ఫిర్యాదులను పరిష్కరించడానికి డబ్ల్యుఎఫ్ఐకి సరైన వ్యవస్థ లేదని, డబ్ల్యుఎఫ్ఐ-రెజ్లర్ల మధ్య పారదర్శకత, కమ్యూనికేషన్ అవసరమని పేర్కొంది. లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 కింద సక్రమంగా ఏర్పాటు చేసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ లేకపోవడంతో పాటు కొన్ని ప్రధాన పరిశోధనలు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

## కేరళలో తొలి 'వందే భారత్' ప్రారంభం

తిరువనంతపురం - కేరళలో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తన రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. తిరువనంతపురం సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 10.30 గంటలకు రైలును మోదీ జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 1 నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఫ్లాగ్ చేయడానికి ముందు ఆయన రైలులోని ఒక కోచ్‌లో పాఠశాల విద్యార్థులతో సంభాషించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా రైలు లోపల విద్యార్థులతో సంభాషిస్తున్నప్పుడు ప్రధాని వెంట ఉన్నారు. చిన్నారులు మోదీ పెయింటింగ్స్, స్కెచ్‌లు, తాము రూపొందించిన వందే భారత్ రైలును చూపించారు. రైలును ప్రధాని జెండా ఊపి చూడడానికి వందలాది మంది ప్రజలు ఎదురుగా ప్లాట్‌ఫారమ్‌పై కూడా గుమిగూడారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాష్ట్ర రాజధానిని కేరళలోని ఉత్తర కాసరగోడ్ జిల్లాతో కలుపుతుంది. ప్రధాని ఉదయం కొచ్చి నుంచి విమానంలో దిగి తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రధానమంత్రి విమానాశ్రయం నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే సమయంలో వందలాది మంది పోలీసు సిబ్బందిని మోహరించడం,



కఠినమైన ట్రాఫిక్ ఆంక్షలతో రాష్ట్ర రాజధాని మొత్తం గట్టి భద్రతా వలయంలో ఉంది.

విమానాశ్రయం నుంచి రైల్వే స్టేషన్ వరకు అతని దాదాపు ఆరు కి.మీ ప్రయాణం రోడ్ షో లాగా ఉంది. ప్రధానమంత్రి తన వాహనం ఫుట్‌బోర్డ్‌పై నిలబడి రోడ్డు పక్కన ఉన్న ప్రజలకు పూల వర్షం కురిపిస్తున్నప్పుడు వారి వైపు చేతులు ఊపారు.

రైలును ఫ్లాగ్‌ఆఫ్ చేసిన తర్వాత, కేరళ సెంట్రల్ స్టేడియం నుంచి కొచ్చి వాటర్ మెట్రో సర్వీస్‌తో సహా అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నారు. ఇక్కడి సెంట్రల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో విద్యుదీకరించబడిన దిండిగల్-పళని-పాలక్కాడ్ సెక్షన్, దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ సైన్స్ పార్క్ వంటి వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి వాటిని జాతికి అంకితం చేస్తారు.

## తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయం...భక్తుల పూజలు

మంచుతుపాన్ తగ్గడంతో కేదార్‌నాథ్ దేవాలయం భక్తుల సందర్శన కోసం మంగళవారం తలుపులు తెరిచారు. మంగళవారం ఉదయం 6.20 గంటలకు కేదార్‌నాథ్ ధామ్ తలుపులు భక్తుల కోసం తెరిచామని శ్రీ బద్రీనాథ్ కేదార్ నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ చెప్పారు. కేదార్‌నాథ్ ధామ్



పోర్టల్‌ను ఆలయ ప్రధాన పూజారి జగద్గురు రావల్ భీమా శంకర్ లింగ్ శివాచార్య ప్రారంభించారు. ఆలయాన్ని 35 క్వింటాళ్ల పూలతో అలంకరించారు. బాబా కేదార్ పంచముఖి చల్ విగ్రహ డోలీ కూడా సోమవారం ధామ్‌కు చేరుకుంది. కేదార్‌నాథ్‌లో అడపాదడపా మంచు కురుస్తున్న దృష్ట్యా యాత్రను ప్రారంభించే ముందు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించాలని కోరారు.యాత్రికుల ఏర్పాట్లపై సమీక్షించేందుకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సాయంత్రం గుప్తకాశీ చేరుకున్నారు. రాష్ట్రంలో చార్ ధామ్ యాత్రకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, భగవంతుని దయ వల్ల గతేడాది కంటే ఈ ఏడాది యాత్రకు భక్తులు అధికంగా వస్తారని సీఎం సింగ్ తెలిపారు.యాత్రికుల రక్షణ కోసం పెద్ద ఎత్తున భద్రతా సిబ్బందిని మోహరించారు.

### పైలట్ పోరును ప్రజాపోరుగా చిత్రించవద్దు: అశోక్ గెహ్లాత్



జైపూర్- తన మాజీ డిప్యూటీ సచిన్ పైలట్‌తో నాయకత్వంపై గొడవల మధ్య, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మీడియా ప్రజలను పోరాడేలా చేయకూడదని అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం తమ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు, కార్యక్రమాలపై దృష్టి పెడుతుందని నొక్కి చెప్పారు. గత ఐదేళ్లలో చేసిన పనుల ఆధారంగా తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విశ్వాసం వ్యక్తం చేశారు. పైలట్‌తో వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో గెహ్లాట్ వ్యాఖ్యలు వచ్చాయి. 2018 డిసెంబర్‌లో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవిపై వీరిద్దరి మధ్య విభేదాలున్నాయి. ఇటీవల 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా వసుంధర రాజే నేతృత్వంలోని బిజెపి హయాంలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూనే పైలట్ గెహ్లాట్‌కు వ్యతిరేకంగా రోజంతా నిరాహార దీక్ష చేపట్టారు. అయితే పైలట్ దాడిపై గెహ్లాట్ ఎలాంటి ప్రత్యక్ష స్పందనను అందించలేదు.

### ముస్లింకోటా రద్దుపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ - ముస్లింలకు నాలుగు శాతం కోటాను రద్దు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మే 9 వరకు అమలు చేయరాదని సుప్రీం కోర్టు మంగళవారం ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ కెఎమ్ జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తే వివాదాలకు ఎటువంటి పక్షపాతం లేకుండా తదుపరి విచారణ జరిగే మే 9 వరకు ముస్లింలకు నాలుగు శాతం కోటా కొనసాగుతుందని పేర్కొంది. నాలుగు శాతం ముస్లిం కోటాను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏప్రిల్ 18న సుప్రీంకోర్టు విచారణను ఏప్రిల్ 25కి వాయిదా వేసింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



బజ్వా సలహా మేరకే అప్పట్లో తాను పంజాబ్, ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్షియల్ అసెంబ్లీలను రద్దు చేశాను. షేబాజ్ షరీఫ్‌ను అధికార పీఠంపై కూర్చోబెట్టాలని బజ్వా చూస్తున్నారని ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ చెప్పారు. - ఇమ్రాన్‌ఖాన్

# ఉపవాసంతో ఉత్తమగతులు

## కెన్యా పాస్టర్ ఆశ్రమంలో ఉగ్రవాద ఉత్పాతం

### తవ్విన కొద్దీ శవాలు... 73కు చేరిన అస్తిపంజరాలు





నైరోబి - ఉపవాసం చేస్తే యేసు ఉత్తమగతులు ప్రాప్తింపచేస్తారంటూ కెన్యాలోని ఒక పాస్టర్ తన వద్దకు వచ్చే భక్తులకు ఉద్బోధిస్తూ ఆశ్రమంలో మరణించిన వారిని ఆశ్రమ పరిధిలోనే ఖననం చేయడం యావత్తు ప్రపంచాన్ని విస్తుగొలిపేలా చేసింది. భక్తుల అజ్ఞానంతో ఆ పాస్టర్ ఎందుకింత వికృతక్రీడకు వినియోగించుకున్నాడో అర్థంగాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆశ్రమంలో తవ్వినకొద్దీ అస్తిపంజరాలు బయటపడుతున్నాయి. సోమవారం నాటికి వాటి సంఖ్య 73కు చేరింది. ఈ మరణాలను ఉగ్రవాద చర్యల ఫలితాలుగా కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందుకు బాధ్యుడైన పాస్టర్ పాల్ మాకెంజీ అరెస్టును రూటో సమర్థించారు. 'మనం చూస్తున్నది... తీవ్రవాదంతో సమాన'మని రూటో అన్నారు. మాకెంజీని భయంకరమైన నేరస్థుడిగా అభివర్ణించారు. జీసస్‌ని కలవడానికి ఆమరణ నిరాహార దీక్ష చేయమని తన అనుచరులకు చెప్పాడనే అనుమానంతో మాకెంజీని అరెస్టు చేశారు. అలా ఉపవాసదీక్షలో కుంగి ఆశ్రమంలో నీరసించిన అనేకమందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మాకెంజీకి చెందిన 800 ఎకరాల గడ్డిబీడులో శిలువలతో గుర్తించిన సమాధులను తవ్వినకొద్దీ అస్తిపంజరాలు బయటపడ్డాయి. సోమవారం నాడు 26 కొత్త మృతదేహాలను వెలికి తీయడంతో మొత్తం మృతుల సంఖ్య ఇప్పుడు 73కి చేరుకుందని మాలిండి సబ్-కౌంటీ పోలీసు చీఫ్ జాన్ కెంబోయ్ అసోసియేటెడ్ ప్రెస్‌తో అన్నారు. పాస్టర్ ప్రధాన చర్చి ఉన్న మలిండిలో ఏర్పాటు చేసిన ట్రేసింగ్ డెస్క్‌లో 112 మంది తప్పిపోయినట్లు కెన్యా రెడ్‌క్రాస్ సొసైటీ ఆదివారం తెలిపింది. మతంతో సంబంధం లేని క్రిమినల్ కేసుగా పరిగణించి క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని చట్ట అమలు సంస్థలను ఆదేశించినట్లు అధ్యక్షుడు రుటో తెలిపారు. 2022లో ఎన్నికైన రూటో, దేశ మొట్టమొదటి క్రైస్తవ మత ప్రచారకునిగా ప్రచారం జరిగింది.

అనేక మంది పాస్టర్లను పార్లమెంటుకు, అవినీతి నిరోధక కమిషన్ వంటి ప్రభుత్వ సంస్థలకు ఆయన నామినేట్ చేశారు. పిల్లల మరణాలకు సంబంధించి పాస్టర్‌ను 2019లో, ఈ సంవత్సరం మార్చిలో రెండుసార్లు అరెస్టు చేశారు. ప్రతిసారీ అతను స్యూరిటీ బాండ్‌పై విడుదలయ్యాడు. ఆ రెండు కేసులు ఇప్పటికీ కోర్టు ద్వారా కొనసాగుతున్నాయి. మలింది ప్రాంతంలో ఆరాధనలు వ్యాప్తి చెందడాన్ని నిరసిస్తూ ఈసారి అతన్ని విడుదల చేయవద్దని స్థానిక రాజకీయ నాయకులు కోర్టును కోరారు.

## శాంతించిన సూడాన్ జనరల్స్

### 72 గంటల కాల్పుల విరమణ



ఖార్టూమ్ - గత పదిరోజులుగా కాల్పుల విరమణతో అట్టుడికిన సూడాన్‌లో ఎట్టకేలకు మంగళవారం నిశబ్దవాతావరణం కనిపించింది. ఇద్దరు జనరల్స్‌కు చెందిన రెండు దళాలు పరస్పరం కాల్పులకు దిగడంతో వందలాది మంది మరణించగా వేలాది మంది గాయపడ్డారు. ఎట్టకేలకు ఇద్దరు జనరల్స్ శాంతికి అంగీకరించి పట్టణంలో 72 గంటల కాల్పుల విరమణ మంగళవారం అమలులోకి వచ్చింది. సుడానీస్ సాయుధ దళాలు (ఎస్ఏఎఫ్), రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) మధ్య సుదీర్ఘ చర్చల తరువాత కాల్పుల విరమణకు అంగీకరించాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సోమవారం అర్ధరాత్రి (జీఎంటీ 2200) నుంచి సంధి గురించి ప్రకటించారు.

## హైతీలో అమానుషం: 12 మంది సజీవదహనం

హైతీలో సంభవిస్తున్న అమానుష హింసాత్మక ఘటనల పట్ల ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. పోర్ట్-ఓ-ప్రిన్స్‌లోని నివాసితులు డజనుకు పైగా అనుమానిత ముఠా సభ్యులను రాళ్లతో కొట్టి సజీవ దహనం చేశారు. హైతీ రాజధానిలో అభద్రత యుద్ధంలో ఉన్న దేశాల మాదిరిగానే స్థాయికి చేరుకుందని ఐరాస హెచ్చరించింది. "సాయుధ వ్యక్తులు ఉన్న మినీబస్సును తనిఖీ చేస్తున్నప్పుడు పోలీసులు ఆయుధాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఈ వాహనంలో ప్రయాణిస్తున్న డజనుకు పైగా వ్యక్తులను జనసందోహం తీవ్రంగా హింసించింది. పోలీసులు బాధితుల సంఖ్యను పేర్కొనలేదు. వీరిని కానాప్-వెర్ట్ అని పిలిచే జిల్లా నివాసితులు హత్య చేశారు. తన పేరును ఎడ్నర్ శామ్యూల్‌గా పేర్కొన్న ఒక సాక్షి అసోసియేటెడ్ ప్రెస్‌తో మాట్లాడుతూ, గుంపులోని సభ్యులు అనుమానిత గ్యాంగ్‌స్టర్‌లను పోలీసుల నుంచి దూరంగా తీసుకెళ్లి కొట్టి టైర్లు వేసి పెట్రోల్ పోసి తగులబెట్టారు.

## తుంటరి వ్యాఖ్యలతో సమయానికి తూట్లు: భారత్



ఐక్యరాజ్యసమితి - పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ తుంటరి వ్యాఖ్యలు చేయడం ద్వారా విలువైన ఐరాస సమయానికి తూట్లు పొడవొద్దని పాకిస్థాన్‌కు భారత్ హితవు చెప్పింది. భద్రతామండలి సమావేశంలో జమ్ము-కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ ప్రస్తావించినప్పుడు భారత శాశ్వత రాయబారి రుచిరా కాంబోజ్ గట్టిగా స్పందించారు. పాక్ చేసే కొంటె వ్యాఖ్యలపై స్పందించడం ద్వారా భద్రతామండలి సమయాన్ని వృథా చేయమని ఆమె స్పష్టంచేశారు. రష్యా అధ్యక్షతన జరిగిన 'అంతర్జాతీయ శాంతి, భద్రత నిర్వహణ: ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను రక్షించడం ద్వారా ప్రభావవంతమైన బహుపాక్షికత' అనే అంశంపై భద్రతా మండలి బహిరంగ చర్చలో కాంబోజ్ పాకిస్తాన్‌కు కఠినమైన ప్రతిస్పందనను అందించారు. ఏప్రిల్ నెల చర్చకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ అధ్యక్షత వహించగా పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి మునీర్ అక్రమ్ తన ప్రకటనలో జమ్మూ కశ్మీర్ గురించి ప్రస్తావించారు. పదేపదే ఈ అంశాన్ని ప్రస్తావించడం మానుకుని గతంలో ఇటువంటి ప్రస్తావన సమయంలోనే భారత్ ఇచ్చిన జవాబులను పాక్ పరిశీలించుకోవాలని కాంబోజ్ హితవు చెప్పారు.

చర్చనీయాంశాలతో సంబంధం లేకుండా ఈ అంశాన్ని పాక్ పదేపదే ఎందుకు ప్రస్తావిస్తోందో, ఔచిత్యం ఏమిటో తమకు అవగతం కావడం లేదని ఆమె వ్యాఖ్యానించారు.

## ఉక్రెయిన్ యుద్ధంపై రష్యాను మందలించిన గుటెర్రెస్



ఐక్యరాజ్య సమితి - సోమవారం రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌పై మాస్కో దాడి దేశానికి, దాని ప్రజలకు భారీ బాధలు, వినాశనాన్ని కలిగిస్తోందని, కోవిడ్-19 మహమ్మారి ద్వారా ప్రేరేపితమైన ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి ఆజ్యం పోస్తోందని అన్నారు. "ప్రధాన శక్తుల మధ్య ఉద్రిక్తతలు చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. తప్పుడు సాహసం లేదా తప్పుడు గణనల ద్వారా సంఘర్షణ ప్రమాదాలు కూడా ఉన్నా"యని గుటెర్రెస్ భద్రతా మండలి సమావేశంలో ఆందోళన వ్యక్తంచేశారు. లావ్‌రోవ్ బహుపాక్షికత, స్థాపక చార్టర్‌పై సమావేశానికి అధ్యక్షత వహించారు. మే 18న ముగియగల ఉక్రెయిన్ ధాన్యాన్ని సురక్షితమైన నల్ల సముద్రం ఎగుమతి చేయడానికి అనుమతించే ఒప్పందాన్ని ఐరాస సేవ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఒదున ఆ ఒప్పందాన్ని కొనసాగించాలని, రష్యా సొంత ధాన్యాన్ని సులభతరం చేయడానికి ఐరాస ప్రతిజ్ఞ చేసిన సంబంధిత ఒప్పందాన్ని కూడా గుటెర్రెస్ కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

పాలకూరలో పోషకాలు ఎన్నో ఉన్నాయి. పాలకూరను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన బెనిఫిట్స్ ఉన్నాయి. రోగనిరోధకశక్తి పెరుగుదలకు, ఎముకలపుష్టికి ఎంతగానో సహాయపడుతుంది. పాలకూరను మహిళల సూపర్‌ఫుడ్ అని కూడా పిలుస్తుంటారు.



# పచ్చబొట్టు చెరిగిపోదులే...

## టాటూలు వేస్తూ యువతరంతో పోటీపడుతున్న 106 ఏళ్ల బామ్మ

పచ్చబొట్టు.. ఫ్యాషన్ ట్రెండ్‌లో ఒక భాగం. ఇప్పుడంటే అమ్మాయిలూ టాటూలు వేసేస్తున్నారు కానీ.. ఒకప్పుడు దీనిలోనూ పురుషాధిక్యతే! 90 ఏళ్ల క్రితమే అపోవాంగ్‌డీ ఈ కళలో ప్రావీణ్యం సంపాదించారు. ఈవిడది ఫిలిప్పీన్స్‌లోని బస్కలన్ అనే గ్రామం. 16 ఏళ్లప్పుడు తండ్రి నుంచి టాటూ శిక్షణ పొంది దాన్నే జీవనాధారంగా మలుచుకున్నారు. తనకు తిండి పెట్టిన పని అంతరించి పోతుందేమోనన్న భయంతో ప్రచారం చేస్తూనే యువతరంతో పోటీపడుతూ రాణిస్తున్నారు కూడా. శరీరమంతా కళింగ తెగ చిహ్నాలని పచ్చబొట్టు వేసుకొని టాటూ ప్రియులను ఆకర్షిస్తున్నారు. అంతేకాదు.. వాటి వెనుక కథలను వినియోగదారులకీ చెబుతారట. దాదాపు 40 నిమిషాలు.. వెదురు కర్ర, ముల్లు, బొగ్గులను సాధనాలుగా చేసుకొని చిత్రిస్తున్న ఆకారాలకు యువత ఫిదా అవుతోంది. కళింగ తెగలో ఈమె చివరి వారసురాలు. తనకి పిల్లల్లేరు. దాంతో ఈ వారసత్వాన్ని కాపాడటానికి తన మేనకోడలికి ఏళ్లుగా శిక్షణ ఇస్తున్నారు. తన గ్రామంలోని మహిళలకీ నేర్పించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నారు. బస్కలన్ పర్వత అందాల్ని చూడటానికి వచ్చిన పర్యాటకులు ఈమె కళకు ఫిదా అవుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ ప్రాంతానికి ఈమె కళే ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. ఫిలిప్పీన్స్ వచ్చిన వారు టాటూ కోసమే బస్కలన్ చూడటానికి వస్తారట. పచ్చబొట్టు అనగానే తమ గ్రామమే గుర్తుకు రావాలన్నది తన కల అంటారు అపోవాంగ్‌డీ. 106 ఏళ్ల వయసులోనూ కొండలు, గుట్టలు ఎక్కి పర్యటకులకు తమ కళను పరిచయం చేస్తున్నారు. ఒంట్లో శక్తి ఉన్నంతవరకూ కొనసాగిస్తానంటున్నారు. ఈ తపనకు మెచ్చే వోగ్ మ్యాగజీన్ ముఖచిత్రంగా ఈమెను ఎంపిక చేసుకుంది. దీనిపై మెరిసిన అత్యంత పెద్ద వయసున్న మహిళగానూ అపోవాంగ్‌డీ నిలిచారు.



హెల్ప్ డెస్క్

### చిన్నపిల్లల చెవిలో గులిమి వస్తే?

చిన్నపిల్లల్లో వచ్చే చెవికి సంబంధించిన సమస్యలలో గులిమి ఒకటి. వాతావరణంలోని దుమ్ము, ధూళి చెవిలోకి ప్రవేశించకుండా నివారించే జిగురు లాంటి పదార్థమిది. చర్మంలోని చెమట గ్రంథుల నుంచి ఇది స్రవిస్తుంది. చెమట లాగానే కొందరిలో మరీ ఎక్కువ. ఉండలు ఉండలుగా బయటికొస్తుంది. దవడల కదలికల వల్ల దానంతట అదే బయటపడుతుంది. కాబట్టి, ప్రత్యేకించి బడ్స్ ఉపయోగించరాదు. బడ్స్ వాడితే గులిమి ఇంకా లోపలికి వెళ్లే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు కర్ణభేరికి గాయం కావచ్చు. గులిమి ఎక్కువగా ఏర్పడి, బాగా గట్టిపడి బయటికి రాకుండా చెవిలో అడ్డుపడినప్పుడు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలు చిన్నారులలో ఆత్మన్యూనతను కలిగిస్తాయి. కాబట్టి, వెంటనే నిపుణులను సంప్రదించండి.

### ఆవకాయ నిల్వ ఉండాలంటే ఈ జాగ్రత్తలు ముఖ్యం



ఆవకాయ నిల్వ ఉండాలంటే అందులో పదార్థాల పాళ్లు ఎంత ముఖ్యమో, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊరగాయ పెట్టే స్థలం తప్పనిసరిగా శుభ్రంగా, పొడిగా ఉండాలి. చేతులకు కూడా తడి ఉండకూడదు. తరిగిన ముక్కల్ని పొడిగా ఉండే కాటన్ వస్త్రంతో తుడిచి పెట్టుకోవాలి. బయట ముక్కలు కొట్టించుకుంటే నాప్కిన్‌తో తప్పనిసరిగా తుడవాలి. కాయ మెత్తగా ఉన్నా, పండినా పక్కన పెట్టేయండి. అవి పచ్చడి రుచిని పాడుచేస్తాయి. టెంకతో సహా ముక్కలు కోస్తే మంచిది. పచ్చడి ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. ఆవకాయలో వాడే ఆవాలు, వెల్లుల్లి, ఉప్పు, కారం, మెంతులు

ఫుడ్ కేర్

వంటివాటిని ముందుగా ఎండలో ఉంచి తడి లేకుండా చేసుకుని వాడుకోవాలి. ఆవకాయ కారాన్ని ఎంచుకునేటప్పుడు రంగుతోపాటు నాణ్యత తెలుసుకోవాలి. కొన్ని కారాలు మరీ ఘాటుగా ఉంటాయి. అలా కాకుండా కమ్మగా ఉండే ప్రత్యేక రకాల్ని ఎంచుకోవాలి. ఇందులో దొడ్డుప్పుని మాత్రమే వేయాలి. బజారులో దొరికే ఐయొడైజ్డ్ ఉప్పుని కాకుండా దొడ్డుప్పు లేదా కల్లుప్పుని మాత్రమే నిల్వ పచ్చళ్లకి వాడాలి. వేరుసెనగలేదా నువ్వుల నూనె పచ్చడి రుచిని పెంచుతుంది. ఆవకాయ కలిపిన తర్వాత సెరామిక్ జార్‌లు, జాడీలు, గాజుపాత్రల్లో మాత్రమే నిల్వ చేయాలి. పొడిగా ఉండే ప్రదేశంలోనే ఉంచాలి. ప్లాస్టిక్‌ని వాడకూడదు. ఇలా చేస్తే పచ్చడి ఏడాది పొడవునా నిల్వ ఉంటుంది.

హెల్ప్ డెస్క్

### ఈ జాగ్రత్తలతో మహిళల్లో రక్తహీనత దూరం

మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలంటే కేవలం శారీరకంగానే కాదు.. మానసికంగానూ దృఢంగా తయారు కావాలి. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలి. అలాగే ఏ వయసులో ఉన్న వారు ఆ వయసుకు తగ్గట్లుగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇంట్లో ఉన్నా, ఉద్యోగానికి వెళ్లినా.. ఆరోగ్యంగా, చురుకుగా ఉండేందుకు రోజూ యోగా చేయాలి. మీరు భుజంగాసనం, భద్రాసనం, పవన్ ముక్తాసనం, నౌకాసనం, బాలాసన్, ఉష్ట్రాసనం చేయవచ్చు. భుజంగాసనం, భద్రాసనం, పవన్ ముక్తాసనం, నౌకాసనం, బాలాసన ,ఉష్ట్రాసనం లాంటి ఆసనాలు వేయండి. మీరు ప్రతిరోజూ ధ్యానం చేస్తే... మానసికంగానూ ప్రశాంతంగా ఉంటారు. సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలంటే మానసికంగా దృఢంగా ఉండాలి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న ప్రేమకథా చిత్రం 'ఖుషి'. మే తొలి వారం నుంచి కశ్మీర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభించుకోనుంది. ఇందులో భాగంగా విజయ్‌పై ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం.



2

'విరూపాక్ష' హిట్ టాక్ రావడంతో సీక్వెల్ ఉంటుందా అనే ప్రశ్న మొదలైంది. సోషల్ మీడియాలో ఓ అభిమాని ప్రశ్నకు సమాధానంగా సీక్వెల్ ఉన్నట్లు తేజ్ హింట్ ఇచ్చాడు.



## హాట్‌టాపిక్‌గా జాన్వీకపూర్ రెమ్యునరేషన్

ఎన్టీఆర్ 30వ చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమలోకి అడుగుపెడుతోంది జాన్వీకపూర్. దక్షిణాదిలో తెలుగు సినీరంగం అంటే ప్రత్యేకమైన అభిమానాన్ని కనబరుస్తుందీ అమ్మడు. తెలుగునాట దివంగత నటి శ్రీదేవికి విశేషమైన అభిమానగణం ఉంది. దాంతో తన అమ్మ మాదిరిగానే తాను కూడా తెలుగు ప్రేక్షకుల ఆదరణ పొందాలని కోరుకుంటున్నది జాన్వీకపూర్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. అయితే ఈ సినిమా కోసం జాన్వీకపూర్ అందుకుంటున్న పారితోషికం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి జాన్వీకపూర్ ఐదు కోట్ల రెమ్యునరేషన్ తీసుకోనుందని. దక్షిణాదిలో అరంగేట్ర చిత్రం ద్వారా అత్యధిక పారితోషికం అందుకుంటున్న తార ఆమెనని అంటున్నారు. బాలీవుడ్ చిత్రాలకు జాన్వీకపూర్ తీసుకునే పారితోషికంతో పోల్చితే ఇది చాలా ఎక్కువని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. కొరటాల శివ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



## విద్యా వ్యవస్థ నేపథ్యంలో నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

విద్యా వ్యవస్థ నేపథ్యంలో స్నేహ చిత్ర పతాకంపై ఆర్ నారాయణమూర్తి ప్రధాన పాత్రలో నటించి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన సినిమా 'యూనివర్సిటీ'. ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ 'మా యూనివర్సిటీ సినిమాకు అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు అందించాలని చెబుతూ ఈ చిత్రాన్ని రూపొందించాను. విద్యార్థులతో పాటు నేటి యువతను ఆకట్టుకునే చిత్రమవుతుంది' అన్నారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## రెజ్లర్ల ఆరోపణలు తీవ్రమైనవి: పోలీసులకు సుప్రీం నోటీసులు

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ మహిళా రెజ్లర్లు ఢిల్లీలో ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిజ్ భూషణ్‌పై లైంగిక దాడి ఆరోపణలు చేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రెజ్లర్లు చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఈ కేసును శుక్రవారం విచారించనున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈ కేసులో ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ప్రభుత్వంతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు ఇచ్చినట్లు రెజ్లర్ల తరపున న్యాయవాది తెలిపారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

బెంగళూరు X కోల్‌కతా
బెంగళూరు - రా.7.30

# రహానే ఇన్.. సూర్య ఔట్

## టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు జట్టును ప్రకటించిన బీసీసీఐ



ఐపీఎల్ టోర్నీ ముగియగానే.. మరో మెగా సమరం క్రికెట్ అభిమానులను పలకరించనుంది. అదే ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్. ఇప్పటికే ఆస్ట్రేలియా, భారత్ ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. ఈ దిగ్గజ జట్ల మధ్య జూన్ 7-11 తేదీల్లో ఓవల్ మైదానం వేదికగా ఈ టెస్టు మ్యాచ్ జరగనుంది. ఒకవేళ మ్యాచ్ ఫలితం తేలకుంటే 12వ తేదీని రిజర్వ్ డేగా ప్రకటించారు. ఇక ఈ మెగా ఫైనల్‌కు టీమ్‌ఇండియా జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టును సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఇందులో మిస్టర్ 360గా పేరున్న సూర్యకుమార్ యాదవ్‌కు చోటు కల్పించకపోవడం గమనార్హం. మరోవైపు తాజాగా జరుగుతున్న ఐపీఎల్‌లో చెన్నై తరఫున అదరగొడుతున్న రహానేను జట్టులోకి తీసుకుంది. తెలుగు కుర్రాడు కేఎస్ భరత్‌ను వికెట్ కీపర్‌గా ఎంపిక చేసింది.

భారత జట్టు ఇదే : రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్‌గిల్, పుజారా, విరాట్ కోహ్లీ, రహానె, కేఎల్ రాహుల్, కేఎస్ భరత్(వికెట్ కీపర్), అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, షమీ, సిరాజ్, ఉమేశ్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్